
ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు



16లో...

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 2 , అక్టోబర్ 2025 16 పేజీలు



అపరాజితాదేవి అనుగ్రహం... నేడు దసరా పర్వదినం

# దసరా

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక



- శక్తి ఆరాధనకు అధిక ప్రాధాన్యత
- మహిషాసుర రాక్షసుడి సంహారం
- పాండవులు జమ్మి చెట్టుపై పెట్టిన ఆయుధాలు తిరిగి తీసిన రోజు
- షమీ పూజతో శని దోష నివారణ,
- షమీ పూజకు ప్రాధాన్యత

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తెలంగాణ రాష్ట్రంలో దసరా పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ, దేవీ నవరాత్రులు, ఆ తర్వాత దసరా పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. తెలంగాణ ప్రజలు వీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో ఆనందోత్సవాలతో దసరా పర్వదినాన్ని జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. కొత్త దుస్తులను కొనుగోలు చేసుకున్నారు. నేడు సాయంత్రం సెమీ పూజ కూడా నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరూ ఈ పూజలో పాల్గొంటారు.



2 లో..

# ఖర్చు చేయాలా వద్దా?

అధికారుల్లో సైతం నెలకొన్న సందిగ్ధత

- డైలామాలో ఆశావహులు
- రిజర్వేషన్లు అనుకూలించలేదని కొందరిలో నిరుత్సాహం
- అందరూ దృష్టి హైకోర్టు తీర్పు పైనే
- పల్లెల్లో కనిపించని ఎన్నికల కోలహాలం
- మరో వారం రోజుల్లో వెలువడనున్న ఎన్నికల నోటిఫికేషన్



# గాంధీలో దైవత్వం...

# మహాత్ముడి ఆలయం



- 2014లో చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో నిర్మాణం
- మందిరం వెలుపల 30 పుణ్యక్షేత్రాల మట్టి
- గాంధీకి గుడి కట్టిన మహాత్మా చారిటబుల్ ట్రస్టు

7లో...

చిట్యాల రూరల్, అక్టోబర్ 01, (ప్రభాతవార్త:

హింసకు తావులేకుండా ఒక్కడే ముందుకు నడిచి, కోట్లాది ప్రజలకు స్ఫూర్తిగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుడు జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. దేశానికి స్వాతంత్రం సాధించటంలో ఆయన ముందుండి ఉద్యమం నడిపారు.



# దసరా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తెలంగాణ రాష్ట్రంలో దసరా పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ, దేవీ నవరాత్రులు, ఆ తర్వాత దసరా పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. తెలంగాణ ప్రజలు వీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో ఆనందోత్సవాలతో దసరా పర్వదినాన్ని జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. కొత్త దుస్తులను కొనుగోలు చేసుకున్నారు. నేడు సాయంత్రం సెమీ పూజ కూడా నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరూ ఈ పూజలో పాల్గొంటారు. ఈ మేరకు షమీ పూజ నిర్వహణ గాను ఆలయాలలో, పలు ప్రాంతాలలో ఏర్పాట్లు చేశారు. హిందువుల ముఖ్యమైన పండుగ దసరా. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయదశమి కలిపి దసరా అంటారు. శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ దసరా. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని కూడా అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కాబట్టి ఆ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతి దేవిని తర్వాత మూడు రోజులు లక్ష్మీ మ్మదేవిని ఆ తర్వాత మూడు రోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. రాముడు రావణుని పై గెలిచిన సందర్భంతోపాటు పాండవులు వనవాసం వెళ్తూ జమ్మిచెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ క్రమంలోనే రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయడము ఆనవాయితీగా వస్తుంది. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భంగా పదవరోజు ప్రజలంతా సంతోషంతో పండుగ జరుపుకుంటారు. అదే విజయదశమిగా పేర్కొన్నారు. దేవి పూజ ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రత్యేకంగా దసరా పండుగను ఘనంగా జరుపుకుంటారు. హిందూ పురాణాల ప్రకారము ఆశ్వయుజ మాసం శుక్లపక్షం దశమి రోజున శ్రీరాముడు లంకాధిపతి అయిన రావణుని పై విజయం సాధించాడని ప్రశస్తి. రాక్షసహారానికి ప్రతీక దసరా. విజయదశమి పర్వదినం గురించి తెలియజేసే ఎన్నో పురాణ గాథలు ఉన్నాయి. అందులో మహిషాసుర వద ప్రాధాన్యమైనది. పూర్వ ము మహిషాసురుడనే రాక్షసుడు ఉండేవాడు. ఈ రాక్షసుడు బ్రహ్మదేవుడు గురించి సంవత్సరాల తరబడి కఠోరమైన తపస్సు చేశాడు. ఏ పురుషుడి చేతిలో తన ప్రాణం పోవద్దని వరం ఇవ్వాలని కోరుకుంటాడు. సదరు వరం గర్వంతో దేవతలను మనుషులను మహిషాసురుడు హింసించడం ప్రారంభించాడు. ఈ నేపథ్యంలో దేవతలంతా బ్రహ్మ విష్ణు మహేశ్వరులను మహిషాసురుడి చర నుంచి రక్షి ంచాలని వేడుకుంటారు. వరమిచ్చిన బ్రహ్మదేవుడే విరుగుడు కూడా చెప్పాడు. దుర్మార్గంగా వ్యవహరిస్తున్న మహిషాసురుడిని చంపే శక్తిని సృష్టిద్దామని నిర్ణయిస్తారు. దేవతలందరికీ శక్తిని ఒక దగ్గరకు చేర్చి స్త్రీ రూపంలో మహిషాసుర మర్దిని సృష్టిస్తారు. అమ్మవారు తొమ్మిది రోజులు మహిషాసురుడితో యుద్ధం చేసి తరుణ్ణి కాపాడుతుంది. నాటినుండి మహిషాసురుడిని సంహరించిన రోజును దసరా పర్వదినంగా జరుపుకుంటారు. అందుకే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా విజయదశమి ప్రఖ్యాతిగాంచింది. అంతేకాకుండా విజయదశమి రోజు లంకాధిపతి అయిన రావణుడిని శ్రీరాముడు జయించాడనే మరో కథ కూడా ఉంది. వీరిద్దరికీ యుద్ధం జరిగినప్పుడు విభీషణుడి ఆదేశం మేరకు శ్రీరాముడు రావణుడి నాభిలో బాణం వేయగా స్పృహ తప్పి పడిపోయాడు. ఈ క్రమంలో అతని నాభి నుంచి అమృతం వెలుబడుతుంది. ఆ తర్వాత శరత్ పూర్ణమి రోజున లంకాపతి రావణుడు శ్రీరాముని పేరు తలుచుకుంటూ ప్రాణాలు వదులుతాడు. అందుకే రాముడు రావణుడిపై విజయం సాధించిన రోజును దసరాగా జరుపుకుంటారు. పురాణాల్లో మరెన్నో కథలు చోటు చేసుకున్నాయి. శమీ వృక్షం అంటే జమ్మి చెట్టు. పాండవులు శమీ వృక్షం రూపంలో అపరాజిత దేవి ఆశీస్సులు పొంది కౌరవులపై విజయం సాధించారు. శ్రీరాముడు విజయదశమి రోజున అపరాజిత దేవుని పూజించి రావణుని సంహరించి విజయం పొందాడు. శ్రీరాముడు శక్తిని మేల్కొల్పిన సమయము ఆశ్వయుజ శుక్ల పాడ్యమి. నాటినుండి పదో రోజు శ్రీరాముడు సంపూర్ణ విజయాన్ని పొంది పుష్పకమెక్కి అయోధ్యకు బయలుదేరాడు. నవరాత్రి ఉత్సవాలను జరిపి విజయదశమి రోజు అందరూ షమీ పూజ చేయడం ఆనవాయితీగా వస్తుంది. విజయదశమి రోజు సాయంత్రం నక్షత్ర దర్శన విజయ సమయాన శమీ వృక్షం వద్ద అపరాజితా దేవిని పూజించి శ్లోకం పట్టిస్తూ చెట్టు చుట్టూ ప్రదక్షి ణాలు చేస్తారు. శ్లోకం రాసిన చీటీలను చెట్టు కొమ్మలకు తగిలిస్తారు. ఈ విధంగా చేయడంతో అమ్మవారి కృప కలుగుతుందని శని దోష నివారణ జరుగుతుందని చెప్తుంటారు. షమీ పూజ అయిపోయిన తర్వాత ఇంటికి వచ్చే ముందు జమ్మి ఆకును తెచ్చుకుంటారు. చిన్నవాళ్లు పెద్దల చేతులలో జమ్మి ఆకును బంగారం అని చెప్పి పెట్టి వారి దీవెనలను అందుకుంటారు. బంగారం లక్ష్మీ మ్మదేవికి ప్రతీక. షమీ పూజ సందర్భంగా అపరాజితా దేవి అనుగ్రహము పొందుతారు. శమీ వృక్షం పాపాన్ని శమింపచేసేది. శత్రువులను నాశనం చేస్తుంది. అర్జునుని ధనువును కలిగి ఉండింది.. శ్రీరాముడికి ప్రియాన్ని కలిగించింది. యాత్రర్తులకు సౌఖ్యాన్నిస్తుంది. చేపట్టిన పనులన్నీ నిర్విఘ్నంగా కొనసాగేలా చేస్తుంది. అందుకే షమి పూజలో ప్రతి ఒక్కరూ పాల్గొంటారు. ఇక దసరా పండుగ రోజు కొత్త దుస్తులను ధరించి పిండి వంటలను చేసుకుంటారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఏ గ్రామం చూసిన జనాలతో సందడి నెలకొంది. ప్రధాన పండుగ కావడంతో ప్రతి ఒక్కరూ తమ స్వగ్రామాలకు చేరుకుని సంతోషంగా పండుగను జరుపుకోనున్నారు. గత నాలుగైదు రోజులుగా దుకాణాలన్నీ జనంతో నిండిపోయాయి. ఒకవైపు నిత్యవసర వస్తువుల కొనుగోలు మరోవైపు నూతన వస్త్రాల కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్లన్నీ జనంతో రద్దీగా మారాయి. జీఎస్టీ స్లాబులు కేంద్ర ప్రభుత్వం తగ్గించడం కొంతమేరకు ప్రజలపై భారం తగ్గింది. దసరా సందర్భంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను కూడా నడుపుతున్నారు. ప్రయాణాలకు ఇబ్బంది కలగకుండా సౌకర్యంగా ఉండేలా బస్సులను ఏర్పాటు చేసి నడుపుతున్నారు. దీంతో దూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు సకాలంలో చేరుకున్నారు. దసరా సెలవుల్లో సంతోషంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు గడిపారు. ఈనెల 4 న తిరిగి విద్యాసంస్థలు పున ప్రారంభం కానున్నాయి.

# ఖర్చు చేయాలా.... వద్దా

**భువనగిరి, అక్టోబర్ 1 :**

ప్రత్యేక కథనంరాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు యాదాద్రి భువనగిరి జిల్లాలో విశేష ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఎన్నికల షెడ్యూల్ వెలువడినా, పల్లెల్లో సాధారణంగా కనిపించే కోలాహలం ఈసారి కనబడకపోవడం గమనార్హం. దీనికి ప్రధాన కారణం బీసీ రిజర్వేషన్లు, హైకోర్టు తీర్పు మట్టూ నెలకొన్న అనిశ్చితి.ఆశావహులు జాగ్రత్తపడే ప్రయత్నం...ఎన్నికల వాతావరణం చల్లగా ఉన్నా, అభ్యర్థుల వెనకడుగు పూర్తిగా లేదు. కొందరు ఆశావహులు ఇప్పటికే ప్రచారానికి శ్రీకారం చుట్టగా, మరికొందరు తీర్పు వచ్చే వరకు డబ్బులు వెచ్చించకుండా 'వేచి చూద్దాం' అనే ధోరణి అవలంబిస్తున్నారు. గ్రామాలలోని ప్రభావవంతమైన కుటుంబాలను, కుల నాయకులను సంప్రదించే పనిలో నిమగ్నమయ్యారు.ఆర్థిక ఇబ్బందుల్లో అభ్యర్థులు...స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా డబ్బు ఆధారితమైన పోటీగా పేరుపొందాయి. కానీ ఈసారి స్పష్టత లేకపోవడంతో చాలా మంది రుణాలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారు. "ఇప్పుడే ఖర్చు చేసి, రేపు సీటు రిజర్వేషన్ తారుమారు అయితే ఏమి ప్రయోజనం?" అన్న ఆలోచన వారికి అడ్డుగా మారుతోంది. పార్టీ లెక్కలు కూడా మారవచ్చు...ప్రధాన రాజకీయ పార్టీలు సైతం దూకుడు చూపడంలేదు. రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థులను ఖరారు చేయాలా? లేక తీర్పు వచ్చే వరకు వేచి చూడాలా? అన్న డైలమాలో ఉన్నాయి. దీంతో బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు, పోస్టర్లు, బేనర్లు ఈసారి ఎక్కువగా కనిపించడం లేదు. పార్టీ నేతలు అంతర్గతంగా మాత్రమే వ్యూహాలు రచిస్తున్నారు.అధికార యంత్రాంగం పకడ్బందీగా..అయితే అధికార యంత్రాంగం మాత్రం ఎలాంటి సందేహాలు లేకుండా ఎన్నికల పనుల్లో నిమగ్నమైంది. గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమలు, ఫ్లెక్సీల తొలగింపు, మద్యం అక్రమ రవాణాపై కట్టడి, కంట్రోల్ రూములు ఏర్పాటు, ఇవన్నీ కఠినంగా కొనసాగుతున్నాయి. కలెక్టర్ స్పష్టంగా "నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించడంతో అధికారుల్లో కఠిన ధోరణి కనవడుతోంది. ఓటర్లలో చర్చలు జోరుగా..ఓటర్లలోనూ "ఎవరు పోటీ చేస్తారు?", "ఎవరి సీటు రిజర్వేషన్ అవుతుంది?" అన్న చర్చలు జోరుగా నడుస్తున్నాయి. అయితే సాధారణంగా ఎన్నికల ముందు కనిపించే విందులు, సామూహిక సమావేశాలు, పెద్ద ఎత్తున ప్రచార వాహనాలు ,ఈసారి కనిపించకపోవడం స్పష్టమైన తేడాగా నిలిచింది. దృష్టి తీర్పుపైనే..ఎన్నికల ఉత్సాహం తగ్గినా, అక్టోబర్ 8 హైకోర్టు తీర్పు తర్వాత వాతావరణం ఒక్కసారిగా వేడెక్కే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రిజర్వేషన్ల తుది రూపురేఖలు వెలువడగానే ఆశావహులు రంగంలోకి దిగుతారని, ఆ తరువాతే అసలు పోటీ వాతావరణం కనిపిస్తుందని అంచనా.

## గాంధీ జయంతి సందర్బంగా వైన్స్,చికెన్,మటన్ షాపులు మూసి వేయాలి:

పసర ఎస్ ఐ కమ్మ, కమలాకర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

పసర అక్టోబర్ గురువారం రెండవ తేదీ, గాంధీ జయంతి సందర్భంగా పసర పోలీస్ స్టేషన్ పరిధిలోని వైన్స్ లు, బెల్ట్ షాప్ లు, చికెన్ మటన్ షాపులు, మూసివేయాలని పసర ఎస్ఐ అప్పు, కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ప్రతి గ్రామం లో స్పెషల్ గా రైడ్స్ జరుగుతాయాని, ఎవరైనా రైడ్ లో పట్టుపడితే వారి మీద కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని వారికి హెచ్చరికలు జారీ చేశారు. అందరు ప్రశాంతంగా గాంధీ జయంతి, దసరా పండుగ జరుపుకోవాలని, గోవిందరావు పేట మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

జిల్లాలో రెండు విడతలగా ఎన్నికలు.

కోర్టు ఆదేశాల మేరకు మంగపేట మండలంలో ఎన్నికలు నిలిపివేత.

స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచా యతీల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.బుధవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం ములుగు జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి. కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో మొత్తం 9 మండలాల్లో 146 గ్రామ పంచాయతీలు,1290 వార్డులు, 87 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 59నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రా పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 1306 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 217 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 11 ఎఫ్.ఎస్.టి,06 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 10 జెడ్పిటిసి స్థానాలకు 03 ఎస్టీ, 04 ఎస్సీ, 01 బీసీ, 01అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 69 ఎంపీటీసీ స్థానాల్లో 22 ఎస్టీ, 06 ఎస్సీ, 22 బీసి, 19 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 09 ఎంపీపీ స్థానాల్లో 04 ఎస్టీ , 01ఎస్సీ, 03 బీసి, 01 అన్ రిజర్వ్ క్యాటగిరిలో కేటా యించామని అన్నారు.జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 110838 మహిళలు 118299 ఇతరులు 22 మంది కలిపి మొత్తం 229159, మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరి శీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటా యించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఎన్నికల నిర్వహణపై ఎవరైనా ఫిర్యాదు చేయాలన్న పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ కు 18004257109 ఫోన్ చేయాలని సూచించారు. ఓటర్లను భయాందోళనలకు గురి చేస్తే చర్యలు తప్పవని, పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫిక్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అధిక కమీషన్ పేరుతో మోసం

## ఇద్దర్ని అరెస్ట్ చేసిన డిండి పోలీసులు

**డిండి, అక్టోబర్ 1, ప్రభాతవార్త,** డిండి పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 0209 2025న ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్, డిండి బ్రాంచ్లో చోటు చేసుకున్న మోసపూరిత గోల్డ్ లోన్ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ పంపినట్లు దేవరకొండ ఏఎస్పీ మోనిక వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఏఎస్పి మోనిక అందించిన వివరాల ప్రకారం ఫిర్యాదుదారుడు రమావత్ శ్రీరాములునకు అంగోత్ వెంకటేష్ తనను తాను పరిచయం చేసుకుని తన యొక్క బంగారం ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్, డిండి బ్రాంచ్ లో తన యొక్క బంగారం వున్నదని ,నీవు అట్టి బంగారం ను డబ్బు కట్టి విడిపిస్తే,పతి లక్షారుపాయాలకు రోజుకు నీకు రూ.3లు ఇస్తాను అని మరియు నాదగ్గర డబ్బులు వున్నపుడు నా బంగారం ను,ని దగ్గర నుండి విడిపించుకుంటానని నమ్మించి ,డబ్బు చెల్లించిన తరువాత డబ్బులు ఇవ్వకుండా ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్, డిండి బ్రాంచ్ మేనేజర్ తో కలిసి మోసం చేస్తున్న దానిని ఛేదించి పోలీసులు ఇద్దరినీ అరెస్టు చేశారు. నిందితుల్లో ఏ1 వెంకటేష్, ఏ2 శ్రీకాంత్ గౌడ్. విచారణలో బయటపడ్డ వివరాల ప్రకారం, ఈ నిందితులు డిండిపరిదిలో ఇలాంటి పద్ధతిలో ప్రజలను మోసం చేసి, మొత్తం రెండు కేసులలో రూ.6,67,350/ దుర్వినియోగం చేశారని, నిందితుల వద్ద నుండి రూ.4,52,000/ నగదు, నకిలీ రసీదులు, రెండు స్మార్ట్ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. నిందితుడు తి1 అంగోత్ వెంకటేష్ ఇదే నెలలోనే హైదరబాద్ లో ఇలాంటి నేరాలు చేసినరాని వెలుగులోకి వచ్చినదని, ప్రజలు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చితన యొక్క బంగారము డబ్బు కట్టి విడిపించి ఇస్తే మీకు ఆదిక శాతం కమిషన్ ఇస్తామని చెప్పి ప్రలోబాలకు గురిచేస్తారు మరియు తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పిస్తాము అని మోసం చేస్తారు. కావున అట్టి మోసలను ప్రజలు గ్రహించి మోసపోవద్దని పోలీసులు తెలిపారు. ఈ తరహా ఆకర్షణీయమైన గోల్డ్ లోన్ రీప్లెడ్జ్ / ఫైనాన్స్ ఆఫర్లపై నమ్మకం ఉంచవద్దని, ఎవరైనా అనుమానా స్పదంగా డబ్బులు అడిగితే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఏ ఎస్ పి మోనిక సూచించారు.

# మహార్నవమి సందర్భంగా ప్రత్యేక పూజలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 1**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పదవరోజు మహర్నవమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల మండపాలలో కొలువుదీరిన దుర్గమ్మను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం. బుధవారం నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని వాసవి భవన్, 13వ వార్డు కనకదుర్గ నగర్,ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న దసరాగుడి, ఎల్లారెడ్డిగూడెంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపం,ఎడవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మండపాలలో ఉదయం నుండి ఆయా మండపాలలో పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అందరికీ దసరా శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలలో ఏ విధంగా అయితే అందరూ కలిసికట్టుగా ఉన్నారో అదే విధంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా అధిష్టానం నిర్ధారించిన అభ్యర్థి గెలుపుకి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషిచేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకారం అందించాలని కోరారు. స్థానిక సంస్థలలో అత్యధిక సీట్లను గెలిపించుకొని దసరా కానుకగా ముఖ్యమంత్రి కి అందజేయాలని పిలుపునిచ్చారు. ఆయా ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, బండసాగర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పాశం శ్రీనివాస్ రెడ్డి, రాధారపు భిక్షపతి విజయలక్ష్మి ్మ, పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్, తాజా మాజీ సర్పంచ్ దూరిమెట్ల వెంకన్న స్రవంతి, వేముల నరసింహ, జాల సైదులు మంజుల, ప్రజ్ఞాపూర్ సత్యనారాయణ, పుల్లెంల అచ్చాలు, ఇదుకుల్లా బిక్షమయ్య, సంపత్, దోసపాటి వేణు, బూరుగు జనార్ధన్, కర్నాటి శ్రీనివాస రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో కన్నుల పండుగగా రథోత్సవం.

**చిట్యాల, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



చిట్యాల కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో జరుగుచున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది, ఈ సందర్భంగా అర్చకులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. ముందుగా ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, వనమా నిఖిల్ కుమార్ స్వాగతం పలికి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నాయకులు పోకల దేవదాసు, వనమా వెంకటేశ్వర్లు, జడల చిన్న మల్లయ్య, పందిరి శ్రీనివాస్, కాటం వెంకటేశ్వర్లు, ఎద్దులపురి కృష్ణ, పందిరి రమేష్, ఏర్పుల పరమేష్, గుడిపాటి లక్ష్మీ ్మనరసయ్య, సాగర్ల గోవర్ధన్, రంగా వెంకటేశ్వర్లు, కోనేటి ఎల్లయ్య, సిల్వేరు శేఖర్, బట్టు ఐలేష్, కుక్కల మోహన్, శ్రీశైలం దేశపాక రాజేష్, బొబ్బల రాంరెడ్డి కొసనం అశోక్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష ్మయ్య గౌడ్, బెల్లి సత్తయ్య పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల రుణాలు వెంటనే మాఫీ చేయాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 1**



తెలంగాణలో చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోచం వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అమ్మన బోలు గ్రామంలో మహాత్మా గాంధీకి వినతిపత్రం ఇస్తూ చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించా లని, అలాగే జియో టాగ్ కలిగిన చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు షరతులు లేకుండా రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, వృత్తిలో ఉన్న చేనేత కార్మికులకు ఐసిఐసిఐ లోంబార్డు హెల్త్ ఇన్సూరెన్స్ 5 లక్షల వరకు వర్తింపజేసే విధంగా చేయాలని, ముఖ్యమంత్రి వర్యులు ఉత్తర్వులు ప్రకటించినప్పటికీ కూడా రుణమాఫీ అమలు కాలేదని అన్నారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభానికి ఎదుర్కొంటుందని తెలిపారు. చేనేత కార్మికులకు ఉపాధి కోల్పోవడమే కాక చేసిన కష్టానికి తగిన ఆదాయం రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిపంపుల చేనేత సహకార సంఘం డైరెక్టర్ రాపోలు వెంకటేశం, వనం మార్ కొండయ్య, దేవలపల్లి మల్లేష్,కోమటి యాదగిరి,కోమటి మనమ్మ, పలు చేనేత కార్మికులు పాల్గొని మహాత్మా గాంధీకి వినతిపత్రం అందజేశారు.

# నేరాలు-దారుణాలు

## గంజాయి కేసులో ...

## ఎంబీబీఎస్ డాక్టర్‌తో పాటు మరొకరు అరెస్ట్

**110 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు , స్కూటీ స్వాధీనం**

**టూ టౌన్ సీఐ సోమ నరసయ్య**



మిర్యాలగూడ. అక్టోబర్ 1 ప్రభాతవార్త ఎంబీబీఎస్ లో సిగరెట్లు, మద్యం, మత్తు పదార్థాలకు బానిసగా మారిన ఓ డాక్టర్, మరో వ్యక్తితో కలిసి గంజాయిని సేవించేందుకు వెళ్తూ పట్టుబడగా టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. బుధవారం మిర్యాలగూడ టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టూ టౌన్ సీఐ సోమ నరసయ్య కేసు వివరాలను వెల్లడించారు. ఏపీలోని ఏలూరు అగ్రహారానికి చెందిన దివాకరుని శ్రీనివాస పవన్ కుమార్ ఉక్రేయన్ లో ఎంబీబీఎస్ చేస్తుండగా డ్రగ్స్ కు అలవాటయ్యాడు. గత కొంత కాలంగా మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో ఉంటూ ఆన్ కాల్ డ్యూటీలో వైద్యునిగా సేవలందిస్తున్నారు. గతంలోనూ మిర్యాలగూడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేశారు. వారం క్రితం సొంత గ్రామం ఏలూరు కి వెళ్లి ఓ గుర్తు తెలియని వ్యక్తి నుంచి 250 గ్రాముల గంజాయిని రూ. 2 వేలకు కొనుగోలు చేసి కొంత సేవించి మిగిలినది తనతోపాటు పట్టణానికి తీసుకొచ్చాడు. తన మిత్రుడైన ఏలూరుకు చెందిన కనకాదండి హరిదత్త భరద్వాజ్ తో కలిసి ... బైపాస్ కి వెళ్లి గంజాయి సేవించేందుకు వెళుతూ టూ టౌన్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. వీరిని రిమాండ్ కు పంపించి 110 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, స్కూటీ స్వాధీనం చేస్తున్నట్లు టూ టౌన్ సీఐ చెప్పారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ రాజశేఖర రాజు పర్యవేక్షణలో గంజాయి కేసును చేదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ ఐ రాంబాబు, ఏఎ స్ఐ చంద్రయ్య, కానిస్టేబుల్స్ అక్బర్ పాషా, రామకృష్ణ, లక్ష ్మయ్య, రాజశేఖర్, రాం తదితరులు ఉన్నారు.

# పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి

**హుజూర్ నగర్ క్రైమ్,అక్టోబర్ 01, ప్రభాతవార్త :**



దసరా పండుగను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని హుజూర్ నగర్ సి ఐ చరమందరాజు బుధవారం ప్రకటనలో కోరారు. గతములో హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో పండగల సందర్భంగా అల్లర్లు , గొడవలు పడిన 35 మంది ట్రబుల్ మాంగర్స్ ని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు . ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదని, దసరా పండుగ రోజునే మహాత్మగాంధీ జయంతి ఉన్నందున ప్రజలు అందరూ రూల్స్ పాటించాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# కన్నం మహేందర్ మృతి కుటుంబానికి తీరనిలోటు.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

చల్వాయి గ్రామానికి చెందిన కన్నం మహేందర్ మృతి చెందడం ఆయన కుటుంబానికి తీరనిలోటు అని ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి అన్నారు, మంగళవారం రాత్రి మహేందర్అనారోగ్యంతో మృతి చెందగా రేగ కళ్యాణి మహేందర్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు,కార్యక్రమంలో ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాల నాగమణి,ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ,మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు,

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి : మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**నడిగూడెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం నడిగూడెంలో జరిగింది.ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ సందర్బంగా స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తాచాటాలని అన్నారు.ఆరు గ్యారంటీలతో,420 హామీలతో ప్రజలను నట్టేట ముంచారని, అమలుకాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను,మహిళలను,నిరుద్యోగులను,సబ్బండ వర్గాలను మోసం చేసింది అన్నారు.స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పనిచేసి ఏకాభిప్రాయంతో అభర్థులను ఎన్నుకోవాలని అన్నారు.ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న మోసాలను,అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్థమయ్యేలా వివరించాలని అన్నారు.ప్రజలు కెసిఆర్ పాలనను



కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ పట్ల ప్రజలు తీవ్రవ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయింది అన్నారు.స్థానికసంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.పార్టీ శ్రేణులు అంతా ఐక్యత రాగంతో పనిచేయాలన్నారు. యూరియా కొరతతో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రజలకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి,మండల సమన్వయకర్త అనంతుల ఆంజనేయులు, మండల కేంద్ర గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్, గార్ల పాటి శ్రీనివాస్‌రెడి,మారుతీ ఉపేందర్,దేవబత్తిని సురేష్ ప్రసాద్,అనంతుల మహేష్,నూనె నాగన్న, దున్న సుధాకర్ దాసరి శ్రీనివాస్,బొల్లం శ్రీనివాస్, యలగొండ నాగేశ్వరరావు, పోటు ప్రసాద్,జలీల్ వివిధ గ్రామాల మాజీ సర్పంచలు, మండల నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు,కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ మహిషాసుర మర్ధినిదేవి గా అమ్మవారు

**మునగాల ,అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు కావడంతో ఇంటింటికి ప్రసాదాల పంపిణీ చేశారు. హోమగుండం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు.తొమ్మిది రోజులపాటు అమ్మవారికి విశిష్ట పూజల అందించి గురువారం శోభయాత్ర నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన దుర్గామాత కు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీసభ్యులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

**కోదాడ, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**
గత తొమ్మిది రోజులుగా పట్టణంలోని కోదండ రామాలయంలో, వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో, నయానగర్, జ్యోతి అపార్ట్మెంట్ వద్ద నిర్వాహక కమిటీవారు నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. చివరి రోజున అమ్మవారు మహిషాసుర మర్ధిని గా భక్తులను అలరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన



కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. సాయంత్రం నిర్వహించిన చండీయాగం కార్యక్రమం తో నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ ల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## షమీ పూజ నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
నేడు దసరా పండుగ సందర్భంగా షమీ పూజ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. గ్రామాల్లో దసరా పండుగ సందర్భంగా సాయంత్రం షమీ పూజ నిర్వహిస్తారు. స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో పూజ నిర్వాహణకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో దసరా పర్వదినాన్ని ఘనంగా జరుపుకునేందుకు అంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న వారంతా స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకోనున్నారు. శరన్నవరాత్రి వేడుకలు నేటితో ముగియనున్నాయి. బుధవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా పలువురు దంపతులు పీఠలపై కూర్చున్నారు. అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. పలు గ్రామాల్లో అన్నదానం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నేడు పలు ఆలయాల్లో, వివిధ ప్రాంతాలలో షమీ పూజ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

**మాజీ ఎమ్మెల్యే బొల్లం. మల్లయ్య యాదవ్**

**మునగాల ,అక్టోబర్ 1, ప్రభాతవార్త :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని వాసవిభవన్ లో బిఆర్ఎస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ఎగరేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలం చెందుతుందన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఓట్లు అడిగే హక్కు కోల్పోయింది అన్నారు. మునగాల మండలంలో అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ఎగరేయాలని అందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయతో పనిచేసుకొని పార్టీని గెలిపించాలని దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు తొగర్ రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ ,సింగిల్‌విండో చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, వల్లపురెడ్డి రామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్రావు, పార్టీ మండల ఉపాధ్యక్షులు నాగిరెడ్డి,మాజీ ఎంపీటీసీ నర్రా ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ ప్రదీప్,మహిళా నాయకురాలు రాణి,మునగాల గ్రామశాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ,ఎల్పి రామయ్య,మండల యూత్ అధ్యక్షులు నవీన్‌రెడ్డి,లక్య నాయక్,గడ్డం లింగయ్య యాదవ్,ఎల్ నాగబాబు, సోమ పంగు సైదులు, ప్రసాద్, గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం, మాంసం విక్రయాలు నిర్వహించవద్దు

**కార్యదర్శి చంద్రశేఖర్**

**మునగాల,అక్టోబర్ 1,ప్రభాతవార్త:**



మద్యం,మాంసం విక్రయాలు నిర్వహించవద్దని మునగాల గ్రామపంచా యతీ కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గాంధీ జయంతి సందర్భంగా గురువారం మద్యం మాంసం విక్రయాలు నిర్వహించినట్లయితే చర్యలు తప్పవు అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని,ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి హంగు ఆర్భాటాలతో పండగలు నిర్వహించవద్దన్నారు. దుర్గామాత శోభా యాత్రలో డీజేలకు అనుమతి లేదన్నారు.ప్రశాంత వాతావరణంలో పండుగ వేడుకలు చేసుకోవాలన్నారు.గ్రామప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అధికారులకు సహకరించాలని కోరారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ

**నడిగూడెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుధవారం నడిగూడెంలో పిఓ, ఏపీఓ లకు శిక్షణ ఇచ్చారు.పోలింగ్ సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలను తెలియజేశారు.ట్రైనర్ రమేష్ ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలుసూచనలు ఇచ్చారు.పిఓ,ఏపీవోలు ఎన్నికల్లో నిర్వహించాల్సిన విధులను తెలియజేశారు. సందేహాలను నివృత్తి చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అనుసరించాల్సిన నియమ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి ఆర్డర్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందని బోనస్

**నడిగూడెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
యాసంగి సీజన్ కు సంబంధించి రైతులకు ఇంతవరకు బోనస్ ఇవ్వలేదని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడంతో ఇక బోనస్ వచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. క్వింటాల్ సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి ఇంతవరకు ఇవ్వకపోవడంతో రైతుల ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక పర్మిషన్ తీసుకొని అయినా రైతులకు బోనాలు చెల్లించాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు 50 వేల పైచిలుకు రైతులకు 25.17 కోట్ల రూపాయల బోనస్ చెల్లించాల్సి ఉందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రైతులు ప్రస్తుతం బోనస్ పై ఆశలు వదులుకున్నారన్నారు.

## ఎన్నికల కోడ్ అమలుపై ఫోకస్

**నడిగూడెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో ఎన్నికల కోడ్ అమలుపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది.రాజకీయపార్టీల నాయకులు సభలు, సమావేశాలు నిర్వహించాలన్న ర్యాలీలు చేపట్టాలన్న అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది.కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు జరగవు. ఇంతవరకు గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తే పనులు మాత్రం కొనసాగించవచ్చు.ప్రారంభోత్సవాలు మాత్రం చేయకూడదు.గోడలపై రాజకీయ పార్టీల నాయకులు వ్రాయించిన రాతలను చెడిపి వేస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు ఉంచడం లేదు.కొత్త పనులు చేపట్టకుండా నిఘాఉంచారు.ప్రభుత్వ పథకాలు మంజూరు గ్రౌండింగ్ చేయకుండా చూస్తున్నారు.స్టేజ్1,స్టేజ్ 2 అధికారుల కు శిక్షణ ఇచ్చారు.బుధవారం పీవోలు,ఏపీఓ ల కు మండల స్థాయిలో శిక్షణ ఇచ్చారు. అధికారులు మాత్రం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు విషయంలో పూర్తిస్థాయి ఫోకస్ పెట్టారు.బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశారు. పోలింగ్ సిబ్బంది ని నియమించారు.పోలింగ్ కేంద్రాలనుకూడా సిద్ధం చేశారు.



## ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**అనంతగిరి అక్టోబర్ 01 ప్రభాత వార్త:**
మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో గల ఎస్సీ కాలనీలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మూసుకు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకుడు బుర్ర పుల్లారెడ్డి అన్నదాన కార్యక్రమంలో హాజరై పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో మొదటిసారిగా దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి ఆట ఇంతే ఉత్సాహంతో దేవీనవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని వారు కాంక్షించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోడపూడి సత్యనారాయణ,కీత లక్ష్మీనారాయణ, మాజీ ఉప సర్పంచ్ దేవప్పంగ కృష్ణ,కాసిం,నాగరాజు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ప్రాజెక్టు సమీపంలోప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద రక్షణ చర్యలు.

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త అక్టోబర్ 1*

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి స్పీల్ వే ద్వారా దాదాపు 5 లక్షల పైన క్యూసెక్కుల వరద నీరు విడుదల అవుతూ ఉండటంతో కృష్ణానది వద్ద జలకళ సంతరించుకుంది. వరదనీరు భారీగా పెరగడంతో వరద పోటెత్తుతున్న పరివాహక ప్రాంతాలు అదే విధంగా పుష్కర ఘాట్ల వద్దకు ప్రజలు, పర్యాటకులు వస్తూ ఉండటం తరచూ ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ ఉండటంతో బుధవారం మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో స్థానిక సీఐ శ్రీను నాయక్,ఎస్ఐ ముత్తయ్య, తిరుమలగిరి ఎస్సై వీరశేఖర్, పెద్ద వూర ఎస్ ఐ ప్రసాద్ రెవెన్యూ



అధికారి అనిల్ తో కలిసి సంబంధిత ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద రక్షణ చర్యలను పరిశీలించారు. శివాలయం పుష్కర్ ఘాట్ వద్ద గేట్లను మూసివేయాలని, ప్రమాద భరితంగా ఉన్న ఓపెన్ స్థలాల్లో పెద్ద మొత్తంలో ముళ్ళకంచవేసి పర్యాటకులు ఎవరిని అటువైపు రాకుండా చూడాలని డి.ఎస్.పి ఆదేశించారు. కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రవాహం ఎదురు తన్ని నెలరోజుల వ్యవధిలో నాగార్జునసాగర్ ను తిలకించేందుకు వచ్చిన ముగ్గురు పర్యాటకులు అవగాహన లేక లోతుకు వెళ్లి గల్లంతయ్యారు ఇలా ఏటా ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా మంగళవారం హైదరాబాదు నుంచి వచ్చిన విద్యార్థులలో ఒక విద్యార్థి గల్లంతు అవటం ఆ విద్యార్థి ఆచూకీ ఇంతవరకు లభించకపోవడం గమనార్హం డీఎస్పీ వెంట సాగర్ ప్రాజెక్టు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆర్ ఐ శ్రీనివాస్ రావు, రెవెన్యూ అధికారులు, స్థానిక పర్యావరణ ఇంజనీర్ బాలాజీ ఉన్నారు.

# మటన్ మార్కెట్ సెంటర్ లో మహా అన్న దానం

*హుజూర్‌నగర్ టౌన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త*

:హుజూర్ నగర్ పట్టణం లో ని 17వార్డు మటన్ మార్కె ట్ సెంటర్ లో మహిళా భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవా ల్లో భాగంగా బుధ వారం అమ్మవారి సన్నిధా నంలో దుర్గామాత అమ్మ వారిని మహిషాసురమర్ధిని దేవి అలంకరణ అవతా రం లో ప్రత్యేక పూజలు చేసిన అనంత రం మహా అన్న దానం కార్య క్రమాన్ని నిర్వాహకులతో కలసి హుజూర్ నగర్ సీఐ చర మంద రాజు మాజీ మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా పోలీస్ సంక్షేమ సంఘం అధ్య క్షులు బెల్లంకొండ రామ చందర్ గౌడ్, రైస్ మిల్లర్ ఏలూరి రాంబాబు లు ప్రారంభించా రు. ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్న ప్రముఖులను శాలువాల తో కమిటీ సభ్యులు ఘనం గా ఆత్మీయంగా సన్మా నిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వ రరావు, పట్టణ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ అమర్, రంగస్థల కళాకారులు దొంతగాని సత్యనారాయణ, నాయ కులు అట్లూరి హరిబాబు, బెల్లంకొండ చిరంజీవి, బెల్లంకొండ వెంకట నారా యణ, కోల మట్టయ్య, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, పండ్ల హుస్సేన్ గౌడ్, కొమ్మగాని వెంకటే శ్వర్లు, దొంతగాని రాజా రమేష్, బత్తిని శ్రీనివాస్, సత్యనా రయ ణ, బెల్లంకొండ సత్యనారాయ ణ, బత్తిని మల్లయ్య , తండు వినోద్, గుండు సాయి, దొంతగా ని,



మణిదీప్, బత్తిని సాయి, జమాల్ పూరి దేవా, మహిళ ఉత్సవ కమిటీ సభ్యులు బత్తిని ధనలక్ష్మి బెల్లం కొండ శోభ కొమ్మగాని వెంకట రావమ్మ, ఎరగాని చిన్న మంగ, బెల్లంకొండ సంధ్య, కప్పల భవాని, గుండు అనసూర్య బెల్లం కొండ మారెమ్మ, తండు యల్లమ్మ, ఎరగాని సునీత, బత్తిని శైలజ తదిత రులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం: మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి

*హాలియా, ప్రభాత వార్త, అక్టోబర్ 1:*

క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం కలుగుతుందని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వల్ల యువకుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగవుతాయని, క్రీడా పోటీలో గెలుపోటములు సహజమన్నారు. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండో బహుమతి 70000, మూడో బహుమతి 50 వేల రూపాయలు అందజేయమన్నకు నిర్వాకులు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, అంకతి సత్యం, కాకునూరి నారాయణ గౌడ్, మే రెడ్డి వల్లపు రెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట్రెడ్డి, భగవాన్ నాయక్ గడ్డంపల్లి వినయ్ రెడ్డి, పోశం శ్రీనివాస్ గౌడ్, వెంపటి శీను, హరినాయకు, విజయ్, అశోక్ నాయక్,



యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రెడ్డి భానుచందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్, సల్ల హనుమంత రెడ్డి, కట్ట రాకేష్, అమరేందర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి జానారెడ్డి నివాళులు

*నిడమనూరు ప్రభాతవార్త అక్టోబర్2*

నిడమనూరు మండల కేంద్రంలో నిడమనూర్ సివిల్ కోర్టులో ఏ జి పి ఉన్నం చిన్న వీరయ్య గారి మాతృమూర్తి ఉన్నం సుబ్బమ్మ బుధవారం ఉదయం అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి నివాసానికి మాజీ సీఎల్పీ నేత, కుందూరు జానారెడ్డి, తనయుడు ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. సుబ్బమ్మ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులందరికీ మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి సుబ్బమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఎడవల్లి వల్లభ రెడ్డి, పురుషోత్తం రెడ్డి శ్రీనివాసరావు, ప్రభాకర్, ఈశ్వర్



తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత కు ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం

*నేలకొండపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మగూడెం గ్రామం నందు దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన అడపాల రామారావు(పీఆర్పీ), సుమతి దంపతులు అన్నదానం కార్యక్రమానికి రూ.25,016లు నగదును వితరణగా అందించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు. అన్నదానం వితరణ చేసిన అడపాల రామారావు దంపతులు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ హోమం నిర్వహించారు.




# హనుమాన్ గాట్ వద్ద కంచె ఏర్పాటు



*ప్రభాతావార్త తిరుమలగిరి సాగర్ అక్టోబర్ 01:*

సోమవారం మధ్యాహ్నం తిరుమలగిరి సాగర్ జమ్మనకోట శివారు లో గల హనుమాన్ ఘాట్ వద్ద హైదరాబాద్ నుండి నాలుగు రు యువకులు నగార్జున సాగర్ క్రస్ట్ తెరవడంతో చూడటానికి వచ్చి ప్రమాదావశత్తు నది లో నలుగురి లో ఒకరు కాలు జారీ కొట్టుకొని పోవడం జరిగింది. ఇట్టి విషయం లో సాగర్ పరివాహక ప్రాంతాలలో ఎలాంటి ప్రమాదాలు సంబవించకుండా ఉండుటకు గాను మిర్యాలగూడ డి ఎస్ పి రాజశేఖర్ రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, అటవీ శాఖ, అధికారులతో సమావేశం నిర్వహించి అందుకు తగిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలను సూచించారు అందులో భాగంగా తిరుమలగిరి సాగర్ సబ్ ఇన్స్పెక్టర్ వీరశేఖర్ హనుమాన్ ఘాట్ వద్ద ఎవరు లోపలకి వెళ్లకుండా ఉండుటకు గాను కంధకం త్రవ్వించి కంచె ఏర్పాటు చేసినారు.

## సేవ దృక్పథంతో స్పందించే మనసుకి ప్రతి రోజు పండుగే

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 1:*



సేవ దృక్పథంతో స్పందించే మనసుకి ప్రతి రోజు పండుగేనని అమీర్‌అలి ఫౌండేషన్ అధ్యక్షులు అమీర్ అలీ, గడ్డం రమణయ్యలు అన్నారు. బుధవారం హలియా పట్టణంలోని రేండు కుటుంబాలకి దసరా పండుగ పురస్కరించుకుని అమీర్‌అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యులు గౌస్ బాబ బియ్యం, యూసుఫ్ కూరగాయలు, జానిపాష కిరాణం సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమీర్‌అలి ఫౌండేషన్ తరుపున రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకూ రంజాన్ కిట్ అందించటం, దసరా సందర్భంగా నిరుపేద కుటుంబాలకి బియ్యం నిత్యావసర సరుకులు అందించటం జరుగుతుంది ప్రతి ఒక్కరు సేవా స్పూర్తి తో ముందుకు రావలని కొరారు. మనం పండుగ చేసుకునే సందర్భంలో మన చుట్టూ పక్కల ఉన్న నిరుపేద కుటుంబాలకు చిరు సహాయం చేద్దాం కులమతాల అతీతంగా మనం చేసే నిస్వార్థ సేవకి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. అనంతరం రేండు కుటుంబాలకి చిరు సహాయం అందించిన మిత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏడుకొండలు, లీంగారేడ్డి, గౌస్ బాబ పాల్గొన్నారు.

## డి ఆర్ డి ఓ పీడీ ఆకస్మిక తనిఖీ



*ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ అక్టోబర్ 01:*

బుధవారం డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోనీ అల్వాలా గ్రామం లో ఆకస్మిక నర్సరీ నిర్వహణ పనులను తనకి చేసారు. అదేవిదంగా అల్వల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్ వారి మొబైల్ యాప్ ద్వారా చేసే ఈ కే వై సి విధానంను పరిశీలించిడం జరిగింది. గ్రామంలో ఉన్నా ప్రతి ఉపాధి హామీ కూలీ లకు కే వై సి చేయాలి అని ఆదేశాలు జారీచేసినారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం రాజేశ్వరి సీసీ లు శ్రీశైలం వెంకటమ్మ నిజాత వి ఓ ఆ లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు య్యెల్లల సంజీవరెడ్డి**

మోటకొండూర్ ,అక్టోబర్ 1, ప్రభాతవార్త : మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంతో ఉండి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు య్యెల్లల సంజీవరెడ్డి అన్నారు.ఆయన బుధవారం మండల కేంద్రంలో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలతో సత్సంబంధాలు ఉండి ప్రజల కోసం సేవ చేసి గెలిచే అభ్యర్థులనే ఎంపిక చేసి గెలిపించాలని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ మాట్లాడుతూ అధిష్ఠానం నిర్ణయానికి అందరు కట్టుబడి ఉండాలని ,ఎవరు తొందరపడవద్దని తెలిపారు.ఆశావాహులు తమ పేర్లు



నమోదు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కొంత మంది ఆశావాహులు తమ పేర్లు నమోదు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఎఎంసి చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్,డైరెక్టర్ తండ రంగయ్య,జిల్లా నాయకులు కొంతం మోహన్‌రెడ్డి, వంగాల మల్లేష్ గౌడ్,మాజీ వైస్ ఎం పి పి ఇల్లందుల మల్లేష్ గౌడ్,మండల మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ,సామ భూపాల్ రెడ్డి బుగ్గ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

## గట్టుప్పల్ జడ్పిటిసి టికెట్ వెల్మకన్నె అభ్యర్థికే కేటాయించాలి



గట్టుప్పల్ ప్రభాత వార్త

గట్టుప్పల్ మండల పరిధిలో జరగనున్న శ్రీగిరి మరియు లీశిగిది ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. వెల్మకన్నె గ్రామం నుంచి బిఆర్ఎస్ పార్టీ తరఫున నలుగురు అభ్యర్థులు బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నారని గ్రామశాఖ ప్రకటించింది.వెల్మకన్నె సర్పంచ్ పదవి జనరల్ కేటగిరీలో ఉండటంతో, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోటీకి ఉత్సాహం చూపిస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలో ఏకాభిప్రాయం సాధించేందుకు పార్టీ తదుపరి సమావేశం ఏర్పాటు చేయనుందని, తర్వాత శ్రీగిది మరియు లీశిగిది అధికారిక అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని గ్రామ శాఖ స్పష్టం చేసింది.జడ్పిటిసి టికెట్‌ను వెల్మకన్నె అభ్యర్థికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ గ్రామ శాఖ ఏకగ్రీవ తీర్మానం చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రావుల ఐలయ్య, తందారుపెల్లి లింగం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భీమనపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు రుద్రగోని వెంకటేష్, ఉపాధ్యక్షుడు భీమనపల్లి రవిశంకర్, కార్యదర్శి భీమనపల్లి ప్రవీణ్, మాజీ అధ్యక్షుడు భీమనపల్లి సత్తయ్య, యూత్ ఉపాధ్యక్షుడు వరికుప్పల మహేష్ పాల్గొన్నారు. అలాగే అచ్చయ్య, సైదులు, మైల వెంకటేశం, పెద్ద పాపయ్య, యాదగిరి, వనం రమేష్, నరసింహ తదితర గ్రామ శాఖ కార్యకర్తలు హాజరయ్యారు.

## సుబ్బమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

నిడమనూరు ప్రభాతవార్త అక్టోబర్2

మండల కేంద్రంలోని నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీ గా ఉన్నం చిన్ని వీరయ్య గారి మాతృమూర్తి ఉన్నం సుబ్బమ్మ బుధవారం ఉదయం అనారోగ్యంతో మరణించడంతో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి వారి నివాసంలో ఉన్న పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సుబ్బమ్మ గారు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని సంతాపాన్ని తెలియజేశారు. సుబ్బమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఆయన వెంట మే రెడ్డి



రాహుల్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కేశ బోయిన జానయ్య, గౌడ్, చేకూరి సూర్యనారాయణ, నల్లమోతు వెంకటేశ్వర్లు, ఉన్న ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి వెండి వస్తువుల బహుకరణ

### మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు

యాదగిరిగుట్ట అక్టోబర్ 1 ప్రభాతవార్త



యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శరన్నవరాత్రి పురస్కరించుకొని బుధవారం అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం ప్రాతఃకాల పూజ సహస్రనామార్చన పారాయణం మహిషాసుర మర్దిని దేవి అలంకరణ రాత్రి నవావరణ పూజ సువాసినీ పూజ మహానవమి నీరాజనం మంత్రపుష్పం తీర్థప్రసాద వినియోగం జరిగాయి. అమ్మవారికి వెండితో చేసిన , శంఖ హస్తం, పాశాస్త్రం, అభయ హస్తం, వరద హస్తాన్ని హైదరాబాద్ చెందిన భక్తులు బహుకరించగా అమ్మవారికి అలంకరించారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన పెంట శ్రావణి కి సత్కారం



రాజాపేట, అక్టోబర్ 1 ప్రభాతవా

రాజపేట మండలాల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు న్యాయవాది పెంట రమేష్, సుజాతల పెద్ద కూతురు పెంట శ్రావణి ఎంబిబిఎస్ లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాలలో సీటు సాధించింది. బుధవారం రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం శ్రావణిని అభినందిస్తూ చేనేత శాలువాతో సత్కరించారు. 42 మార్కులు సాధించి వరంగల్ లోని ప్రతిమ కాలేజీలో ప్రభుత్వం తరపున పెంటాస్ శ్రావణి ఉచితంగా సీటు దక్కించుకుంది. రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, కోశాధికారి కనకుంట్ల శేఖర్, కార్యదర్శి బీర్ల శ్రీను, గౌరవ అధ్యక్షులు పెంట రమేష్ తదితరులు ఉన్నారు..

## చెక్కులపై సంతకాలు చేయని ప్రత్యేక అధికారిని.

## .. గ్రామపంచాయతీ సిబ్బందికి సొంత డబ్బులను ఇచ్చిన పంచాయతీ కార్యదర్శిలు...

రాజాపేట, అక్టోబర్ 1 ప్రభాతవా

రాజపేట మండలం రేణిగుంట బేగంపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిని వ్యవసాయ శాఖ అధికారి పద్మజ గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల చెక్కులపై సంతకాలు చేయకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులను బుధవారం అందజేశారు. బేగంపేట, రేణిగుంట గ్రామపంచాయతీ సిబ్బంది మూడు నెలల వేతనాలు బకాయి ఉండగా ప్రభుత్వం నుండి ఒక నెల వేతనం మంజూరి అయింది. అట్టి డబ్బులు సిబ్బందికి పంపిణీ చేసేందుకు చెక్కులపై ప్రత్యేక అధికారి పద్మజ సంతకాల కోసం ఐదు రోజుల నుండి చేస్తున్న ప్రయత్నాలు విఫలమయ్యాయి. పద్మజ నివసిస్తున్న హైదరాబాద్ కు చెక్కులపై సంతకాల కోసం రావాలని చెప్పి, తాను విజయవాడలో ఉన్నానని రావద్దని తెలిపినట్లు సదరు కార్యదర్శులు వివరించారు. రైతు వేదిక దగ్గరికి సంతకాల కోసం వెళ్ళిన సందర్భంలో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కార్యదర్శులు చెప్పారు. దసరా పండుగ ఉండడంతో తమ సొంత డబ్బులను గ్రామపంచాయతీ సిబ్బందికి ఇచ్చినట్లు కార్యదర్శులు చెప్పారు. ఈ విషయం ఎంపీడీవో వద్దకు వెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఏవో పద్మజ వివరణ ఇస్తూ ఖాళీ చెక్కులపై సంతకాలు పెట్టాలని రేణిగుంట కార్యదర్శి కోరారని, చెక్కు బుక్కులు వెంట తీసుకురావడం లేదని అందుకే ఆలస్యం జరిగిందని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ స్పందించాలని గ్రామపంచాయతీ సిబ్బంది కోరుతున్నారు.

## మదర్ డైరీ డైరెక్టర్ కు సన్మానం



రాజాపేట ,అక్టోబర్ 1, ప్రభాతవార్త:

మదర్ డైరీ డైరెక్టర్ గా అఖండ విజయం సాధించిన సంధిలా భాస్కర్ గౌడ్ ను ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్ల నాగరాజు, ఇప్పసిద్దులు, మరల శీను, ఎండి ఆవీదు, ఇప్ప వెంకటయ్య, గోపగాని యాదగిరి గౌడ్, వెంగళదాసు బుచ్చి లింగం లు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా భాస్కర్ కృతజ్ఞతలు చెప్పారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త

: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని ముందస్తుగా గాంధీ పార్క్ వద్ద పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గాంధీ పార్కు వద్దగల వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ పరిసర ప్రాంతాలు మొత్తం శుభ్రం చేసి పిచ్చి మొక్కలు తొలగించి చెత్తాచెదారం డంపింగ్ యార్డ్ కు తరలించారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహాన్ని కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి స్వయంగా నీటితో కడిగి శుభ్రం



శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కంటే స్వచ్ఛత ముఖ్యమని దేశ ప్రజలకు గాంధీ నినాదం ఇచ్చారన్నారు.అదేవిధంగా 25 సెప్టెంబర్ 2025 రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమంలో శ్రమ దానం చేసిన మున్సిపల్ మెప్మా స్టాఫ్ కి అందరినీ ప్రశంసా పత్రా లు ఇచ్చి సన్మానించారు అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలో ఉన్న అన్ని మాంసపు దుకాణదారులు తమ షాపులు మూసివేసి రేపు మాంసపు అమ్మకాలను ఆపి వేయాలని అన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించిన చట్ట పరమైన చర్యలు తీసు కోవడం తోపాటు వ్యాపార లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్లు రంగారావు, దివ్వెల రామారావు పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, వార్డు ఆఫీసర్లు , జూనియర్ అసిస్టెంట్ లు, సానిటరీ జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ పట్టాభి రామునికి ఘనంగా మాస కల్యాణం

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 1



నార్కెట్పల్లి మండలం చిన్న తుమ్మల గూడెం, మాండ్ర, కక్కిరేణి శివారులలో కొలువైయున్న అనంత స్వర్ణగిరిలో శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ, నరేందర్ రెడ్డి మమతల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో ప్రధానఅర్చకులు ఉత్తరపల్లి మణికంఠ చార్యులు, పౌరోహితులు ఉత్తర పల్లి నరసింహ్మా చార్యులు, అర్చకులు శివానంద్ లు శాస్త్రక్తంగా మాస కల్యాణ కార్యక్రమాలను భక్తులకు వివరిస్తూ నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, స్వామివారికి అభిషేకం, నూతన పట్టువస్త్రాలు అలంకరణ, కళ్యాణ తంతు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, లక్ష్మీ ప్రసన్న, నల్ల భిక్షం రెడ్డి,బత్తుని రమేష్, క్రిష్టారెడ్డి,గురిజ అశోక్ స్వామి, యాట వెంకన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## మృతుని కుటుంబానికి సంతాపం, ఆర్థిక సహాయం అందజేసిన ఉష

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 1



మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన మానుపాటి దశరథ అనారోగ్యంతో మరణించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య బుధవారం ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి, 5000 రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. అంతిమయాత్రలో పాల్గొని కుటుంబా నికి ధైర్యంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుత్తా నర్సిరెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెల్లెంల గోపాల్ రెడ్డి, జక్కలి పరమేష్,మాజీ వార్డుమెంబర్లు సోమనబోయిన యాదయ్య, చిరుమర్తి నర్సింహా, బోడిగె యాదయ్య,కాంగ్రెస్ నాయకులు మైల యాదయ్య, బొడిగె స్వామి,బింగి శ్రీను చాడ రాజురెడ్డి,మానుపటి నర్సింహా, విశ్వనాథుల గణేష్, సోమనబోయిన మచ్చగిరి పాల్గొన్నారు.

## అక్టోబర్ 2.. గాంధీ జయంతే కాదు.. మరెన్నో విశేషాలు!

చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :

దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 2వ తేదీన జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (మహాత్మాగాంధీ) జయంతి అని దేశమంతా జరుపు కుంటారు. కానీ ఈ మహనీయుడి జన్మదినం రోజుననే మరెన్నో ప్రత్యేకతలు ఉన్నాయని తెలుసా... మహాత్మా గాంధీ జయంతిని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా జరుపుకొంటారు. దీనిని 2007లో ఐక్యరాజ్యసమితిచే గుర్తించ బడిన స్మారక దినం. జాతిపిత జయంతినాడే మచ్చలేని నాయకుడు, కేంద్ర తొలి రైల్వేమంత్రి, దేశ రెండో ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి కూడా ఇదే రోజు జరుపుకుంటారు. ఇరువురి మహనీయులు జన్మించిన సంవత్సరాలు వేరైనా తేదీలు మాత్రం ఒకటే కావడం విశేషం. ఇక స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో విదేశీ వస్తు బహిష్కరణ కీలక పాత్ర పోషించింది. గాంధీజీ పిలుపు మేరకు భారతీయులు ఖాదీ దుస్తులు ధరించి స్వాతంత్ర్య సంగ్రామానికి మద్దతుగా నిలిచారు. ఈ నేపథ్యంలో మహాత్ముడి జయంతిని జాతీయ ఖాదీ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఇదే రోజును మాదకద్రవ్య వినిమయ వ్యతిరేక దినంగానూ చేసుకుంటారు. అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు దానోత్సవ (జాయ్ ఆఫ్ గివింగ్) వారంగా జరుపుకుంటారు. పేదవారికి ఉన్నవారు తోచినంత దానం చేయడమే ఈ ఉత్సవాల సందేశం. దాతృత్వం, గొప్పదనాన్ని తెలియజేయాలనే సంకల్పంతో 2009లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈఏడాది దసరా పండుగతో కలిసిన గాంధీ జయంతి రావడం విశేషం. అహింస, ఆనందం అన్నీ ఒక్క రోజు చేర్చబడ్డాయి.

## అమ్మవారి సన్నిధిలో అన్నదానం

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 1



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను మండలమంతటా వివిధ గ్రామాలలో పలు రకాలుగా ఆనంద ఉత్సా హాలతో భక్తి శ్రద్ధలతో జరుపు కుంటు న్నారు పూజా కార్యక్రమాలలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్య క్రమాలను కూడా ఏర్పాటు చేస్తు న్నారు. మండలంలోని చెరువుగట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారి సన్నిధిలో మంగళవారం సాయంత్రం పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత పది రోజుల నుంచి అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నందుకుగా కమిటీ సభ్యులకు పలువురు నాయకులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రేగటి నవీన్ రెడ్డి, కమ్మంపాటి వెంకటయ్య, మేకల కరుణాకర్ రెడ్డి, శంకర్, నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

## మహాత్మాగాంధీ దంపతుల విగ్రహాలు... చిన్నకాపర్తి ఆదర్శం

చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త : చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో సతీ సమేతంగా మహాత్మా గాంధీ కస్తూరి బాయి విగ్రహాలు ఏర్పాటు చేయడంతో గ్రామా నికి ప్రత్యేకతను అందిస్తు న్నాయి. సాధారణంగా చాలా గ్రామాల్లో, పట్టణాల వీధుల్లో, కూడళ్లలో జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (మహాత్మా గాంధీ) విగ్రహాన్ని మనం చూస్తుంటాం. కానీ గాంధీజీతో కలిసున్న ఆయన సతీమణి కస్తూరిబాయి గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసు కోవడం మనకు అరుదుగా కనిపిస్తుంటాయి. కానీ చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో మహాత్మా గాంధీతో పాటు ఆయన సతీమణి కస్తూర్బా గాంధీ ఉన్న రెండు విగ్రహాలను గ్రామస్తులు ప్రతిష్టించి ప్రత్యేకతను చాటుకున్నారు. గ్రామంలోని ఆకర్షణీయమైన విగ్రహాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన కొన్నాళ్లకు సతీసమేతంగా గాంధీ విగ్రహాలను ప్రతిష్టించి నాటి స్వాతంత్ర్య సమరయోధులతో మహాఅన్న సంతార్పణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీకి సహకారమందించిన కస్తూరిబాయి గాంధీ విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేసుకున్న చిన్నకాపర్తి గ్రామం పలు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. కాలక్రమేణా విగ్రహాలు అక్కడక్కడ దెబ్బతిడంతో నాటి సర్పంచి విగ్రహాలకు మరమ్మతులు చేయించి రంగులద్దారు. విగ్రహాల వద్ద దిమ్మెను నిర్మించి జాతీయ జెండాలోని మూడురంగులను వేయించారు. ప్రతి సంవత్సరం గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఈ విగ్రహాల వద్ద గ్రామస్తులు కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. విజయదశమి (దసరా) రోజున విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అనంతరం జమ్మికి ఊరేగింపుగా వెళ్లడం ఆనవాయితీగా కొనసాగుతూ వస్తోంది.



## సిపిఎం అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య



చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం ఎల్లప్పుడూ కష్టపడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. బుధవారం చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో నిర్వహించిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి సిపిఎం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గత ముప్పై సంవత్సరాలుగా పార్టీ బలపరిచిన వారే సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపిటిసి సభ్యులుగా ఎన్నుకోబడుతున్నారని గుర్తుచేశారు. ఈ సమావేశం లో జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల నాయకులు అరూరి శ్రీను, మెట్టు నర్సింహా, పరమేష్, బలరాం, బాతరాజు గోపాల్, వెంకటేష్, యాదయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

# ఉరుమడ్లలో దుర్గంబిక చండీ హోమం

చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :



దసరా పండుగను పురస్కరించుకుని చిట్యాల మండలం లోని ఉరుమడ్ల గ్రామంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగు తున్నాయి. బుధవారం పదో రోజు శ్రీకనక దుర్గమ్మ తల్లి మహిషా సురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ వల్లపు బుద్దుడు, తన కుమారులు వల్లపు రాకేష్, వల్లపు సాయి, గ్రామస్థు లతో కలిసి అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన దుర్గాంబిక చండీ హోమంలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. హోమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సు లు అందుకున్నారు. దుర్గాదేవి గ్రామస్తులపై చల్లని చూపు కురిపించి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు ప్రసా దించాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భవానిమాలదారులు, యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



# గాంధీలో దైవత్వం...మహాత్ముడి ఆలయత్వం

**2014లో చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో నిర్మాణం**
**మందిరం వెలుపల 30 పుణ్యక్షేత్రాల మట్టి!!**
**గాంధీకి గుడి కట్టిన మహాత్మా చారిటబుల్ ట్రస్టు**





**చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:** హింసకు తావులేకుండా ఒక్కడే ముందుకు నడిచి, కోట్లాది ప్రజలకు స్ఫూర్తిగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుడు జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. దేశానికి స్వాతంత్రం సాధించ టంలో ఆయన ముందుండి ఉద్యమం నడిపారు. ప్రజలు గాంధీని దేశ జాతిపితగా గుర్తించి, ఆయన లోని దయ, సత్యం, అహింసా విలువలను మహ నీయులుగా భావించారు. దేశ ప్రజలు గాంధీని మహాత్ముడిగా పిలుస్తూ, గాఢ ప్రేమతో మహాత్మాగాంధీ అని పిలిచారు. గాంధీ సిద్ధాం తాలను భావి తరాలకు తెలియ జేయ డానికి, ఆయన అభిమానులు మహాత్మాగాంధీకి గుడిని నిర్మించారు. నిజమే.. గాంధీకి గుడి కట్టించారు. భగవంతుడితో సమానంగా భావించి, మహాత్మాగాంధీకి పూజా గుడి ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన గుడి నిర్మాణం జరిగింది. ఈ గుడిలో నిత్యం మహాత్మా గాంధీకి పూజలు నిర్వ హిస్తున్నారు. భగవంతుడు కనపడడు.. ఏదుటివారిలో చేసే సహాయం ద్వారా మాత్రమే కనిపిస్తాడు. అందుకే కనిపించని దేవుడు కన్నా కనిపించే మానవుడే మిన్న. శ్రీకృష్ణుడు, శ్రీ రాముడు, ఏసుక్రీస్తు, గౌతమ బుద్ధుడు, మహా వీరజైన్, శ్రీ షిర్డీ సాయిబాబా మానవ రూపంలో దైవత్వాన్ని మూర్తీభవించారు. గాంధీజీ సత్యం, అహింసా, శాంతి సూత్రాలను పాటిస్తూ, ప్రతి ఒక్కరికి ఖహింసను విడనాడి, శాంతియుతంగా జీవించాలి ఖ అని చెప్పారు. ఆయనలోని దైవత్వాన్ని గుర్తించడానికి మహాత్మా చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి గాంధీ గుడి నిర్మించబడింది. నేడు గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ గుడిపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

## గాంధీ గుడి ప్రత్యేక

ఆలయంలో ప్రధాన ఆకర్షణ నల్లరాతితో చెక్కిన గాంధీ విగ్రహం మరియు ధర్మచక్రం. ఆలయంలోని కింద అంతస్తులో ధ్యాన మందిరం, సమీపంలో పంచభూతాలు, నవగ్రహ దేవతల విగ్రహాలు ఉన్నాయి. అదనంగా తులసీ కోటను కూడా ఏర్పాటు చేశారు. పూజల అనంతరం భక్తులకు డ్రై ఫ్రూట్స్ ప్రసాదం అందించడం గుడి ప్రత్యేకత. జైన దిలావర్ తరహాలో ఏర్పాటైన ఘంటానాదం సుత్తితో కొట్టినప్పుడు ఖఓంఖ శబ్దం ఆలయ ప్రాంగణంలో వినిపిస్తుంది.



## గాంధీలో దైవత్వం గుర్తించి.. గుడి నిర్మాణం

భారతదేశానికి బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్రం తీసుకురావడానికి ఉప్పు సత్యా గ్రహాలు, అహింసా ఉద్యమాలు చేపట్టిన గాంధీని చాలామంది దైవత్వం గల వ్యక్తిగా గుర్తించారు. మహాత్మా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మోర శ్రీపాల్ రెడ్డి, గౌరవ సలహాదారు మోర భూపాల్ రెడ్డి తెలిపారు. ప్రసిద్ధ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్, ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, ఫ్రెంచ్ తత్వవేత్త రోలాండ్, మార్టిన్ లూథర్ కింగ్ వంటి వారు గాంధీ లోని దైవత్వాన్ని గుర్తించారు. 2004లో శ్రీపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు గుంటూరు జిల్లాలో మహాత్మా చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేశారు. మండలంలోని పెద్దకాపర్తి శివారులో సుమారు 4 ఎకరాల భూమిలో 2012 అక్టోబర్ 2న భూమి పూజతో నిర్మాణం ప్రారంభమైంది. నిర్మాణం పూర్తయిన తర్వాత, 2014 సెప్టెంబర్ 15న శాస్త్రోక్త పూజలు, అర్చనలు, హోమాలతో గాంధీ విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్టాపన చేశారు.

## గాంధీకి నిత్య పూజలు... ఆలయంలో ప్రశాంత

గుడిలో ప్రతిరోజూ పూజలు, దూపదీప నైవేద్యాలు నిర్వహిస్తారు. ఉదయం, సాయంత్రం గర్భగుడిలో ప్రత్యేక పూజలు, హారతులు జరుగుతాయి. ప్రయాణీకులు, స్థానికులు గుడిని సందర్శించి పూజలు నిర్వహిస్తారు. గుడికి వెళితే, దేవాలయాల వంటి ప్రశాంతత అనుభూతి లభిస్తుంది. గర్భగుడిలో గాంధీ విగ్రహం దర్శనం భక్తులకు మహాత్ముని ప్రత్యక్షత అనిపిస్తుంది. పూజల తర్వాత భక్తులు శాంతిని పొందుతారు.

## గర్భగుడి చుట్టూ 30 పవిత్ర పుణ్యక్షేత్రాల మట్టి

భక్తుల కోరికను నెరవేర్చడానికి, వివిధ పవిత్రక్షేత్రాల మట్టి గర్భగుడి చుట్టూ అమర్చారు. జమ్ము వైష్ణవి దేవి, మధుర శ్రీకృష్ణ, ఉజ్జయిని మహాకాళేశ్వర్, గువాహతి కామాఖ్య, పూరి జగన్నాథ్, తిరుమల తిరుపతి, సిద్ధ వినాయక, హాజీ అలీ దర్గా, సబర్మతీ, రాజ్ ఘాట్ వంటి పలు స్థలాల మట్టి ఉంచారు.

## పవిత్ర గ్రంథములు.. ధ్యాన మందిరం

భక్తుల సౌకర్యార్థం, అన్ని మతాల పవిత్ర గ్రంథాలు గుడిలో అందుబాటులో ఉన్నాయి. భగవద్గీత, ఖురాన్, త్రిపీటకములు, జైనవాణి, గురుగ్రంథ్, సత్యశోధన ప్రతులు భక్తులు చదివి ఆధ్యాత్మిక అనుభూతి పొందుతారు. ప్రశాంతత కోసం, విశాలమైన ధ్యాన మందిరం ఏర్పాటు చేశారు. శ్వేత రంగులో ధ్యానముద్రలో గాంధీ విగ్రహం ఎదురుగా భక్తులు ధ్యానం చేస్తారు.

## పంచభూతములు... నవగ్రహాలు

గాలి, నీరు, నింగి, అగ్ని, భూమి వంటి పంచభూతాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. భక్తులు వీటిని దర్శించి, ప్రకృతి కరుణం, ధాన్యపరిపూర్ణత కోసం పూజలు చేస్తారు. నవగ్రహ దేవతలను ప్రత్యేకంగా అమర్చారు. భక్తులు దర్శించి పూజలు నిర్వహిస్తారు. భక్తులు గుడిలో పూజలు తర్వాత వెలుపల వట వృక్షం/మర్రికు ముడుపులు కట్టి కోరికలు కోరుతారు.


## గాంధీ గుడికి ఎలా చేరుకోవాలి

నల్లగొండ నుంచి 32 కి.మీ, 65వ నంబర్ జాతీయ రహదారిపై ఉంది. చిట్యాల నుంచి హైదరాబాద్ వైపున వెళ్తే, పెద్దకాపర్తి గ్రామ శివారులో గుడి కనిపిస్తుంది. గుడి ఉదయం 8 నుండి సాయంత్రం 7 వరకు తెరిచి ఉంటుంది.

# బొప్పారం గ్రామంలో దేవిశరన్న నవరాత్రి ఉత్సవంలో పాల్గొన్న దైద

**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 1**

ఈ రోజు కేతేపల్లి మండలం బొప్పారం గ్రామంలో దేవి శరన్న నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, బోళ్ల వెంకట్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా ఎన్.ఎం.డి.సిచైర్మెన్, పెరుమాళ్ళ శేఖర్,మాజీ ఎంపీపీ కేతేపల్లి మండలం కేషయ్య సింగిల్ విండో డైరెక్టర్, తిరుపతి శ్రీను, నంద్యాల రమణ, సల్ల సంజీవ రెడ్డి, చిర్ర వెంకట్ రెడ్డి,దుర్గందేవదాసు,ఆకుల ప్రభాకర్ రావు, సోమయ్య, రావుల వెంకన్న, మల్లయ్య, మహేష్, శ్రీకాంత్, సతీష్, నవీన్, సైదులు, వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






# పలువురి కుటుంబాలను పరామర్శించిన మల్లికార్జునెడ్డి

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 1**



మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బండారు యాదగిరి ఇటీవలి మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జునెడ్డి బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి యాదగిరి మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉన్న బండారు యాదగిరి వ్యక్తిత్వాన్ని గుర్తుచేసుకొని బాధను వ్యక్తం చేశారు. చెరువుగట్టు గ్రామంలో బండ ఐలమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. చెరువుగట్టు గ్రామానికి చెందిన బండ నవీన్ ఇటీవలి కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. రేగటి మల్లికార్జున రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. గుమ్మల బావి గ్రామంలో బానాల రామనరసమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట చెరువుగట్టు తాజా మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ, బత్తుల అంజిరెడ్డి, దాసోజు కోటి, కనకాల సతీష్ తదితరులు ఉన్నారు.

# షమీ షమీయతే కరపత్రాల ఆవిష్కరణ



**కట్టంగూర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త,**

విజయదశమి పర్వదినం సందర్భంగా షమీ శమియతే పాపం.. షమీ శత్రు వినాశనం.. అర్జునస్య ధనుర్దారి... రామస్య ప్రియదర్శనం...అని ముద్రించి తమ కుటుంబ సభ్యుల చిరునామాలతో కూడిన విజయదశమి సందర్భంగా జమ్మి వృక్షం వద్ద జరిగే పూజల్లో జమ్మి చెట్టుకు సమర్పించే ఈ పత్రాలను లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన స్టార్ జనరల్ స్టోర్ యజమాని కటికం రాములుగౌడ్ సహకారంతో ముద్రించారు. మండల వ్యాప్తంగా దాదాపు రెండువేల కరపత్రాలను ముదిరించినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరపత్రాల దాత కటికం రాములు గౌడ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కింగ్స్ కట్టంగూర్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరు వెంకటేశ్వర్లు, కోశాధికారి పోగుల రాములుగౌడ్, సభ్యులు కడవేరు మల్లికార్జున్, బొడ్డుపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఒక జడ్పిటిసి 14 ఎంపీటీసీ స్థానాలకు పోటీ

*:బీబీనగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నహాక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ప్రబారి వగేటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎంపీటీసీ జడ్పిటిసి అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని తెలిపారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం పై వైఫల్యాలను, కాంగ్రెస్ 6 గ్యారంటీల గారడి ప్రభుత్వం పై తీవ్రమైన వ్యతిరేకత ఉన్నందుని తెలిపారు.స్థానిక ఎన్నికలలో బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం అధిక నిధులతో గ్రామాల్లో స్ట్రీట్ లైట్స్, రోడ్లు, గ్రామపంచాయతీ ఫండ్ 100 రోజుల పని పథకం, స్మశానవాటికల నిర్మాణాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమైన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మూడోసారి కేంద్రంలో ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆపరేషన్ సింధూర్, జీఎస్టీ ఎత్తివేయడం వలన 336 వస్తువుల పైన ధరలు పేదలకు మధ్యతరగతి జనాలకు అందుబాటులకు వచ్చాయని తెలిపారు. బిజెపి తరఫున జెడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులు భారీ ఎత్తున విజయం సాధిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు కాసుల శ్రీకాంత్ గౌడ్,



గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అప్పి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బానోతు బాల్య నాయక్, బర్ల ఐలయ్య, మండల కార్యదర్శి మోటే మహేష్, మండల కోశాధికారి పాదం గణేష్, సీనియర్ నాయకులు కొలను లక్ష్మారెడ్డి, గడ్డం జంగారెడ్డి, భువనగిరి స్వామి గౌడ్, ముష్కి సుధాకర్ రెడ్డి, యాస బాలకృష్ణారెడ్డి, గాదె లింగారెడ్డి, సురకంటి జంగారెడ్డి, పొట్ట నవీన్ కుమార్, దేవరూపాల శ్రీధర్, సుదర్శన్, పంజాల ప్రవీణ్ గౌడ్, కడ్నె పాండురంగం, తంతరపల్లి అమర్ లింగం గౌడ్, సంకూరి శ్రీకాంత్, దాసపోయిన వెంకటేష్, రాసాల శేఖర్, తోట వెంకటేష్, ఉప్పల చారి, జిట్ట మధుసూదన్ రెడ్డి, భూస్పాక మల్లేష్, తోట వెంకటేష్, బానోత్ బుచ్చానాయక్, మండల భూత్ అధ్యక్షులు మండల కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లలు అనే నిబంధనను తొలగించాలి

*గుండాల, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*



ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీకి అనర్హులు అనే నిబంధనను వెంటనే తొలగించాలని బీజేపీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి గూడ నారాయణ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం ఆయన విలేకరుల తో మాట్లాడారు . 1995లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఈ నిబంధన వల్ల అనేకమంది ప్రజా సేవ చేయాలనే ఉత్సాహం కలిగిన ఆశావహులు నిరాశ చెందారని అన్నారు. తమ గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నికల ద్వారా సేవ చేయాలనుకున్నా, ఈ నిబంధన అడ్డంకిగా మారిందని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి నిబంధన వల్ల రాష్ట్రంలో జనాభా తగ్గే ప్రమాదం ఉందని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దీనిని రద్దు చేసిందని గూడ నారాయణ గౌడ్ గుర్తుచేశారు. అదే విధంగా తెలంగాణలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఈ అంశంపై స్పందించి, పునరాలోచించి, అక్టోబర్ 9వ తేదీ లోపు ఈ నిబంధనను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి కూడా పోటీ హక్కు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## పకడ్బందీగా అమలు చేయాలి

*అడ్డగూడూరు, అక్టోబర్ 01 ప్రభాత వార్త:*



రెండవ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మదిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నోటిఫికేషన్ వెలుడినందున అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

*నాగారం అక్టోబర్ 1 ప్రభాతవార్త.*



స్థానిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి అని తాసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో కే మారయ్య లు అన్నారు బుధవారం మండల పరిధిలోని కనిగిరి గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన స్థానిక ఎన్నికలపై శిక్షణ కార్యక్రమానికి నిర్వహించే పాల్గొని మాట్లాడుతూ స్థానికలు ఎన్నికల నిర్వహణపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు అధికారులు శిక్షణ ను చేసుకోవాలని కోరారు ఎన్నికల నిర్వాణపై అధికారులు పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి తప్పులు దొరలకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వాసం ప్రభాకర్ మాస్టర్ ట్రైనర్లు నాగు మల్లయ్య బ్రహ్మం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానంలోకెల్లా అన్నదానం గొప్పది

*నాగారం అక్టోబర్ 1 ప్రభాతవార్త.*



అన్ని దానంలోకెల్లా అన్నదానం గొప్పది అని ఫ్రెండ్స్ యూత్ నిర్వాహకులు పత్తేపురం రవి అన్నారు బుధవారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని సూచించారు భక్తి భావాన్ని పెంపొందించుకున్నప్పుడే మానసికంగా ప్రశాంతత ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ వనం ప్రవీణ్ వంగల కుమార్ కుంభం అరవిందు శ్రీకాంత్ ప్రవీణు నరేష్ సాయి శ్రవణ్ వంశీ విజయ్ గోపగాని సాయి గౌతమ్ ఎరసాని ప్రణయ్ చిత్తలూరి తరుణ్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## రక్తదానం ప్రాణదానంతో సమానం

*బీబీనగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త*



రక్తదానం ప్రాణదానంతో సమానమని బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ అన్నారు. స్వస్థ్ నారి సశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్ లో రెడ్ క్రాస్ సొసైటీతో కలసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో 36 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్కిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ అనురాగ్, డాక్టర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



*బీబీనగర్, అక్టోబర్ 1 ప్రబాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని రహీంఖాన్ గూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ను బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాల పనులు వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద పడిశాల లో ఘనంగా చండీ హోమం

*గుండాల ,అక్టోబర్ 1 ప్రభాతవార్త:*



శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్దపడిశాల గ్రామంలోని శ్రీ దుర్గమాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చండీ హోమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పురోహితులు వి.కృష్ణమోహన్ చార్యులు మాట్లాడుతూ, చండీ హోమం నిర్వహించడం వలన పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని, అన్ని పనులలో ఆటంకాలు తొలగి విజయం చేకూరుతుందని తెలిపారు. ఆరోగ్యం, అష్ట ఐశ్వర్యాలు లభించి, ఊరు సుభిక్షంగా కరువు, కాటకాలు లేకుండా అభివృద్ధి చెందుతుందని అన్నారు.కార్యక్రమంలో శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు నత్తి సైదులు, ప్రధాన కార్యదర్శి కందుకూరి చందు, కమిటీ సభ్యులు అన్నెపర్తి లక్ష్మణ్, నత్తి బాబు, నత్తి సతీష్‌తో పాటు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ. అక్టోబర్ 1 ప్రభాతవార్త*

హిందువుల అతి పెద్ద పండుగ దసరా అని, దసరా పండుగను నియోజకవర్గ ప్రజలంతా ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి కోరారు. బుధవారం పలు కాలనీలలో జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలని ప్రారంభించి ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని 26 వార్డులో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొదిల వెంకన్న యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



ప్రారంభించారు. సుమారు 2 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రాజశేఖర్, కట్ట శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి లింగయ్య సాంబయ్య,పట్టాభి లతో పాటు నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 01(ప్రభాత వార్త)*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు చెందిన 2008 2009 బ్యాచ్ పదవ తరగతి చెందిన విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల లక్ష్మీ ్మ ఫంక్షన్ హాల్లో బుధవారంఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధనం అందించిన ఉపాధ్యాయులకు సన్మానించి ఏమంటుందు అందజేశారు. విద్యార్థులు పాఠశాలలో చదువుకునేటప్పుడు తమ జ్ఞాపికలను పూర్తి చేసుకుని ఒకరినొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజా ప్రభాకర్ రెడ్డి సురేంద్ర కుర్ర శ్రీనివాస్ దావల మల్లికార్జున్ సంతోష పూర్వ విద్యార్థులు 2008 2009 జి శంకర్ ఎం జనార్ధన్ ప్రసాద్ నరేష్ రాంబాబు సురేష్ శేఖర్ సురేష్ మధు బాలకృష్ణ శేఖర్ నరేష్ జ్యోతి స్వప్న అశోక్ శ్రీను మానస శైలేందర్ నాగయ్య వెంకన్న నరేష్ రమేష్ కళ్యాణి సత్యవతి మమత ఉమా జ్యోతి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## అధిక శాతం కమిషన్ పేరుతో నమ్మించి మోసం. ఇద్దరు అరెస్ట్

### విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించిన ఏఎస్పి మోని

*దేవరకొండ, అక్టోబర్ 01, ప్రభాత వార్త :*

బ్యాంకులో ఉన్న బంగారం విడిపించి ఇస్తే అధిక శాతం కమిషన్ ఇస్తామంటూ రూ. 16,67,350 వసూలు చేసి తప్పించుకు తిరుగుతున్న ఇద్దరినీ డిండి పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను దేవరకొండ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏఎస్పి మోనిక వెల్లడించారు. డిండి మండలం హజ్యా తండా కు చెందిన అంగోతు వెంకటేష్(26), ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ డిండి బ్రాంచ్ మేనేజర్ ఉడుతల శ్రీకాంత్ గౌడ్(30) ఇద్దరు లక్షకు రోజుకు రూ.1000 కమిషన్ ఇస్తానని నమ్మించారు. తరువాత వసూలు చేసిన డబ్బులను దుర్వినియోగం చేస్తూ కనిపించకుండా పోయారు. డబ్బులు రాకపోవడం వీరిద్దరూ కనిపించకపోవడంతో ఇటీవల బాధితుడు దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన రమావత్ శ్రీరాములు పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల విచారణలో నిందితులిద్దరూ నాగర్ కర్నూల్ జిల్లా గుంత కోడూరు లో ఉన్నట్లు తేలింది. దీంతో వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 4,52,000 నగదు, నకిలీ రసీదులు, 2 స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. డిండి సీఐ బీసన్న, దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి, డిండి ఎస్ఐ బాలకృష్ణ తదితరులు ఉన్నారు.




## రావణాసురుని కంటే భయంకరం సింగిల్ యూస్ ప్లాస్టిక్ భూతం

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*



రావణాసురుని కంటే భయంకరమైనది సింగిల్ యూస్ ప్లాస్టిక్ భూతమని గ్రీన్ క్లబ్ ట్రస్టు అధ్యక్షులు ముప్పారపు నరేందర్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లో గల రైస్ మిల్లర్స్ బిల్డింగ్ అసోసియేషన్ వద్ద 15 అడుగుల ప్లాస్టిక్ భూతాన్ని మున్సిపాలిటీ సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు దేశంలోని మొట్టమొదటిసారిగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్లాస్టిక్ నివారణ పై గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రజల్లో అవగాహన కనిపించుటకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల తో భూతాన్ని తయారుచేసి విజయదశమి సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు విజయదశమి నుండి ప్లాస్టిక్ ను తరిమివేస్తామంటూ ప్రతిజ్ఞ చేసి క్లాత్ సంచులు వాడాలన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ను మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తోట కిరణ్ సహాయ కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు ముప్పారపు నాగేశ్వరరావు, తల్లాడ రామచంద్రయ్య తొణుకునూరు మురళీమోహన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎండి గౌసుద్దీన్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ , జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులను ఆకస్మికంగా తనిఖీ.

..మండలంలోని నర్సరీలలో మొక్కల శాతం పెంచాలి జాబ్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తికి ఈ కేవైసీ చేయాలి ఉపాధిహామీ పనులపై నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తప్పు డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి

*పెద్ద అడిశర్లపల్లి, 01 అక్టోబర్ ప్రభాతవార్త:*



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని పనుల పురోగతిపై సిబ్బంది నిరక్ష ్యం వహించినట్లయితే చర్యలు తప్పువని డి ఆర్ డి ఓ ,పి డి శేఖర్ రెడ్డి అన్నారు, బుధవారం నాడు మండలంలోని బాలాజీ నగర్ తండా గ్రామాలలోని ఉపాధి హామీ నర్సరీని ఆకస్మిక తనిఖీ చేసి మొక్కలను పరిశీలించారు, అనంతరం 7 రిజిస్టర్లను పరిశీలించి గ్రామ పంచాయతీల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్లను సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి పనులు పశువుల పాకాలు, ఇంకుడు గుంతలు, జాబ్ కార్డ్ అప్డేషన్, సెవెన్ రిజిస్టర్లు అప్డేషన్, వికేవైసీ వారం రోజుల్లో పూర్తి చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు, అనంతరం మహిళా సంఘాల సిబ్బంది అధికారులతో సమావేశం తీసుకోవడం జరిగింది, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చూసుకోవాలని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్, చంద్రమౌళి, ఏపీవో శ్రీనివాస్, ఇంచార్జ్ ఈసీ దశరథ్ రెడ్డి, ఏపిఎం, నాగ లీల, వెలుగు సీసీలు, పంచాయతీ కార్యదర్శి తిరుపతమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలి

### మిర్యాలగూడ ఎం.వి.ఐ చంద్రశేఖర్

*మిర్యాలగూడ. అక్టోబర్ 1 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా వి చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నాగార్జున సాగర్ చెక్ పోస్ట్ లో ఏం వి ఐ గా పనిచేస్తున్న చంద్ర శేఖర్ ను ఫుల్ అడిషనల్ చార్జిగా మిర్యాలగూడకు బదిలీ చేశారు. చంద్రశేఖర్ 2012 బ్యాచ్ కు చెందగా తొలుత హైదరాబాదు, కోదాడ, నారాయణపేట, నిజామాబాద్, ఉప్పల్ ప్రాంతాలలో ఎంవిఐ గా పనిచేశారు. ఏడాదిన్నర నాగార్జున సాగర్ లో చెక్ పోస్ట్ వద్ద ఏం వి ఐ గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు బస్సుల ఫిట్నెస్ విషయంలో అన్ని తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలి

*మిర్యాలగూడ. అక్టోబర్ 1 ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున మిర్యాలగూడ డివిజన్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట ్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఉండకూడదన్నారు. రాజ కీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేస్తున్నామని, ఎన్నికల సందర్భంగా ఎవరు కూడా 50 వేల మించి నగదు తీసుకెళ్లకూడదని సూచించారు. ఆయా చెక్ పోస్ట్ ల వద్ద ఎంసీసీ టీములతో పాటు తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ వెలువలనుందని ఎన్నికల నిబంధన ప్రకారం నామినేషన్ లు స్వీకరిస్తామన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని ఎవరు ఉల్లంగించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎలాంటి రాజకీయ సమావేశాలు, సభలు, నిర్వహించవద్దని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేంతవరకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ సురేష్ కుమార్, డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట కురుమ కుల సంఘ ఎన్నిక

*ఇల్లంతకుంట,(ప్రభాతవార్త:*

గ్రామ కురుమ కుల సంఘం ఎన్నికలు బుధవారం జరిగాయి.అధ్యక్షులుగా భైరి బాలయ్యను సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు ఒగ్గు నర్సయ్య,సలహాదారుగా చెలిమిళ్ల కనుకయ్య,ఉపాధ్యక్షులుగా చెలిమిళ్ల శ్రీను,మ్యాకల ఐలయ్య,ఎగుర్ల రాము, ప్రధాన కార్యదర్శిగా పర్స ఐలయ్య, సహాయ కార్యదర్శిగా భైరీ కనుకయ్య, దయ్యాల రామకృష్ణ , కోశాధికారిగా ఎగుర్ల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా భైరీ రాయమల్లు,ఎగుర్ల శ్యామ్,ముక్క బాబు,పరదా మల్లయ్య,భైరి చిన్న బాలయ్య, ఆడితం బాలయ్య,బండారి మహేష్,భైరి ముత్తయ్యను ఎన్నుకున్నారు.



## పాకశాల కు వంట సామాగ్రి అందజేత

హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవా



మండలం బూరుగడ్డలోని శ్రీ ఆదివరాహ వేణుగోపాల లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయానికి భక్తులు వంట సామాగ్రి బుధవారం అందజేశారు నర్సాయిగూడెం గ్రామానికి చెందిన ఊదల గణేష్ ఆలయంలోని పాక శాలకు రూ 11,316 విలువైన వంట సామాగ్రి విరాళంగా అందజేశారు.దాత గణేష్ కు ఆలయ అర్చకులు హరీష్ కుమార్ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమమలో రాములమ్మ, వెంకటేష్ ,శివకృష్ణ, వినయ్ ,వంశీకృష్ణ ,అలివేలమ్మ ,పద్మ, లక్ష్మి పాల్గొన్నారు .

## పేద కుటుంబానికి రూ 10 వే ల ఆర్థిక సహాయం

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 1, ప్రభాత వార్త:



పట్టణం లోని 18 వార్డ్ శ్రీనగర్ కాలనీ కి చెందిన నిరుపేద పిల్లుట్ల భూదేవమ్మ అకాల మరణం చెందగా వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందు ల్లో ఉన్న విషయం తెలుసుకుని 19 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్, తెలంగా ణ విద్యా సమితి రాష్ట్ర అధ్యక్షు లు పెండెం తారక్ గౌడ్ వారి మిత్రబృందం కలిసి రూ 10 వేల సహాయం బుధవారం కుమా రులు పిలుట్ల లింగయ్య, సైదుబ లు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ కే సైదా, మాజీ కౌన్సి లర్ వల్లపు దాసు యల్లమ్మ వెంకటేశ్వర్లు, పిల్లుట్ల నర్సింహా, బానోతు రమ్య, జాలా ప్రశాంత్, బానోతు నాగ, షేక్ నాగుల మీరా, పాల్గొన్నారు

## వాసవి వనిత క్లబ్బుల మాజీ అధ్యక్షులకు సన్మానం



నేరేడుచర్ల అక్టోబర్ 1 ప్రభాతవాం

వాసవి క్లబ్ వ్యవస్థాపక దినోత్స వం సంద ర్భంగా నేరేడు చర్లలో గతంలో వాసవి వనిత క్లబ్బుల అధ్యక్షులుగా పనిచేసిన వారిని ఘనంగా సన్మానించారు, వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి వాసవి, వనితా క్లబ్ అధ్యక్షులు ఐతా కృష్ణసుమంత్, గరిణె జ్యోతి డిస్ట్రిక్ట్ పిఆర్ ఓగరిణె అరుణకుమారి, డిస్ట్రిక్ ఇంచార్జ్ లు రాచకొండ శ్రీనివాసరావు కంది బండ శ్రీనివాస్, వీరవెల్లి శ్రీలత, క్లబ్ ప్రధాన కార్యదర్శి గరిణె వాసు, కోశాధికారి చెరుకు రాము,వాసవి వనితా క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, కోశాధికారిఊర్మిళ,గరిణె రాధిక, ఊటుకూరి నటరాజు జూలూరు అశోక్,పోతుగంటి సత్యనారాయణ పోతుగంటి సత్యం చందా కిషన్ లను శాలువాలలతో జ్ఞాపికలతో సన్మానించారు.

## సర్వీస్ లో ఉన్న టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త :





సర్వీస్ లో ఉన్న టీచర్లకు టెట్ పరీక్ష మినహాయింపు నివ్వాలని, సిపిఎస్ రద్దు తో సహ అన్ని ఆర్థికపరమైన డిమాండ్లను పరిష్కరించి వేతన సవరణ చేపట్టాలని ఎస్ టి యు రాష్ట్ర పరిశీలకులు కొనకంచి వీర రాఘవులు అన్నారు. బుధవారం పట్టణం లోని ఎస్ టి యు భవన్ లో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్ టి యు ముందుండి పోరాడుతుం దన్నారు. జిల్లా ఎస్టియు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బంధం వెంకటే శ్వర్లు, ప్రధాన కార్య దర్శిగా పాలూరి అంజయ్య, ఆర్థిక కార్యదర్శిగా నేలపట్ల సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్లుగా అత్తి వెంకటేశ్వర్లు, ఒరుగంటి నాగేశ్వరరావు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీల కులు వీర రాఘవులు ప్రకటించా రు. అదనపు ప్రధాన కార్యదర్శి గా బి రామచంద్రారెడ్డి, రాంరెడ్డి, అసోసియేట్ అధ్యక్షు లుగా టి భాస్కరరావు, బూర వెంకటేశ్వర్లు, భూక్య చందూ లాల్, గుండు ఆదినారా యణ, ఉపాధ్యక్షులుగా కీత శ్రీనివాస రావు, భూక్య రూప్లా నాయక్, నందిపాటి సైదులు, షేక్ మాభా ష, కంచుగంటి వెంకటేశ్వర్లు, అనంతు రామారావు, బి పవన్, మహిళా ఉపాధ్యక్షులుగా మీసాల వెంక టరమణ,వలిశెట్టి రాణి,కార్యద ర్శులు గా మోదుగు రంగారెడ్డి, నుసత్ జహాన్, స్వర్ణలత, నేల పట్ల కల్పన, కోటగిరి శివయ్య, పిల్లుట్ల రామ్మూర్తి, బెజవాడ శ్రీనివాస్ సాంస్కృతిక కార్యద ర్శిగా తంగెళ్లపల్లి లోకేష్, మంజునాథ్, ఆర్థిక సంఘం సభ్యులు గా కొండ వీరబాబు, రామిశెట్టి వీర నారాయణ కందు ల యశోధర ఎన్నిక య్యారు. ఈ సమావేశం లో కె వి సత్యనారాయణ, ఆర్ శ్రీనివా సరావు, ఒరు గంటి నాగేశ్వరరా వు,

## 52 మంది రోగులకు వైద్య పరీక్షలు

నేరేడుచర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త



ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా బుధవారం నేరేడుచర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ తేజ స్వరూప్ వైద్య పరీక్షలు చేశారు, 52 మంది రోగులను పరిశీలించి పరీక్షి ంచి వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పున్న నాగిని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్, డి ఈ ఓ జ్యోతి సూపర్ వైజార్ ధనమ్మ వెంకటేశ్వర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ మహిషాశుర మర్ధిని దేవీ అలంకరణ .





మేళ్ళచెర్వు అక్టోబర్ 01 ప్రభాత వా

స్థానిక శ్రీ దుర్గా దేవి ఆలయంలో బుధవారందసరా నవరాత్రుల ఉత్స వముల 10వ రోజు కార్యక్రమాలలో భాగంగా అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి నిరంతర కుంకుమార్చనలు అభిషేకములు శ్రీ చక్ర అర్చనలు, మంగళహారతులు అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాలు, పులిహోర, గారెలు, చక్కెర పొంగలి నైవేద్యములను ఆరగింపు చేశారు. శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత, శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి, శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి, శ్రీ కోదండరామాలయంలో మండలంలోని అన్ని గ్రామాలలో 10వ రోజు దసరా నవరాత్రుల ఉత్స వములు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమాలలో చండీ ఉపాసకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ లలితా ఉపాసకులు యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ విద్యా ఉపాసకులు వీణ సాయి శ్రీనివాస వెంకటరామ శర్మ కొంకపాక శివవిష్ణు వర్ధన శర్మ శివ ధనుంజయ శర్మ, సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసు దేవా చార్యులు, భట్టర్ శేషు స్వర్ణ యాజి వెంకట నారాయణ వామ దేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారా చార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులందరూ సంక్షేమ బోర్డు కార్డులు పొందాలి



నేరేడుచర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులందరూ సంక్షేమ బోర్డు కార్డులు పొందాలని నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ కోరారు.బుధవారం నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మికసంఘంకార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూనిత్యం ప్రమాదాల అంచున అందమైన భవనాలు నిర్మాణం చేస్తున్న కార్మికులకు ప్రభుత్వంభరోసాకల్పించాలన్నారు,సంక్షేమ బోర్డు ప్రమాద బీమా 10 లక్షలు,సాధారణ మరణ బీమా 2 లక్షలకు పెంచాలన్నారు.ప్రభుత్వం సంక్షేమ బోర్డు లోని నిధులు పక్కదారి మల్లకుండా,కార్మికుల సొమ్ము కార్మికులకే ఖర్చు చేయాలన్నారు. ప్రభుత్వం కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికులకు అడ్డాలలో మౌలిక వసతులు కల్పించాలని,60 సంవత్సరాలు దాటిన కార్మికులకు 5 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులందరూ వెల్ఫేర్ బోర్డు కార్డులు పొంది,రెన్యువల్ లో ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్,కోశాధికారి గుంజ రవీందర్,చిన ఖాజావలి, కోటేశ్వరరావు,షరీఫ్,అజయ్ కుమార్,బిక్షం,సైదా,కరీముల్లా,మట్టయ్య,నాగరాజు,నాగుల్ మీరా, వెంకన్న,శ్రీను,శివ తదితర కార్మికులు పాల్గొన్నారు.




## శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా అమ్మవారు





నేరేడుచర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త

శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్స వాల లో భాగంగా 10 వ రోజు బుధవారం నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయం, శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా అలంకరించారు, ఆలయ పూజారులు మెలుగుశ్రీనివాసాచార్యులు,ఉగ్రగడండి శివప్రసాద్ శర్మ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, భక్తులకు మహిషాసుర మర్దిని అవతార చరిత్రను భక్తులకు వివరించారు, ప్రతినిత్యం ఉదయం సాయంత్రం నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భక్తులు అత్యధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొని పూజలు చేస్తున్నారు, ఆలయ కమిటీలు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షి స్తూ తీర్థ ప్రసాదాలను అందజేస్తున్నారు, ఆయా కార్యక్రమాలలో ఆలయం కమిటీ చైర్మెన్ లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, కొణతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్ ,కే సూరిబాబు, కట్ట గణేష్ రెడ్డి, తాళ్లసురేష్ రెడ్డి ,ఆరె కృష్ణారెడ్డి, కొణతం రాంరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, కిషోర్ ,వెంపటి హరి, భరత్, గెల్లి లక్ష్మీ నారాయణ, ముఖపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్లను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

నేరేడుచర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త



నేరేడుచర్లను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు, బుధవారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం లో పార్టీ ముఖ్యుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 35 శాసనసభ స్థానాలు పెరిగే అవకాశం ఉన్నందున,ప్రతి జిల్లాకు ఒక నూతన శాసనసభ స్థానం ఏర్పాటు అయ్యే సూచన కల్పిస్తున్నందున సూర్యాపేట జిల్లాకు సంబంధించి నేరేడుచర్లను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం కొంతకాలం మిర్యాలగూడ శాసనసభలో భాగంగా మరి కొంత కాలంగా హుజూర్నగర్ శాసనసభ పరిధిలో అంతర్భాగంగా ఉన్నందున ప్రత్యేక నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేస్తే అందరికి అందుబాటులో ఉంటుందని, ప్రస్తుతం మున్సిపల్ కేంద్రంగా ఉన్నదని చుట్టూ కృష్ణా పరివాహ ప్రాంతంతో పాటు మూసి పరివాహక ప్రాంతం కూడా ఉన్నదని తెలంగాణలో ప్రఖ్యాతి గాంచిన జాన్ పహాడ్ దర్గా ఈ ప్రాంతంలో ఉన్నదని జాన్ పహాడ్ దగ్గరలోని దక్కన్ సిమెంట్స్ కు రైలు మార్గం సౌకర్యం కూడా ప్రస్తుతానికి ఉన్నదని జడ్చర్ల భద్రాచలం నేషనల్ హైవే లో ఉన్న ఈ ప్రాంతం అసెంబ్లీగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కటికోల వెంకట బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## విజయవాడ కనకదుర్గమ్మ సేవలో ప్రభుత్వ విప్ బీర్ల కుటుంబం

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 1 ,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రజలతోపాటు ఆలేరు నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కనకదుర్గమ్మను ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత అమ్మవారిని వేడుకున్నారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయవాడలోని ఇంద్ర కీలాద్రిపై కొలువైన శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వారి వార్లను బీర్ల దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 11 రోజులపాటు అమ్మవారిని రోజుకొక



అలంకారంతో పూజిస్తారు. బుధవారం ఉదయం శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని వారు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ మర్యాదలతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యుల స్వాగతం పలుకగా ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు.




## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు

**యెల్లంల సంజీవరెడ్డి**

**మోటకొండూర్,అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



మోటకొండూర్ జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి అన్నారు.ఆయన ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన మోటకొండూర్ ప్రెస్‌క్లబ్ ను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విలేకరుల పాత్ర కీలకమైనదని విలేకరులు సమాజంలో జరుగుతున్న మంచి చెడులు అన్ని సంఘటనలు ప్రభుత్వానికి ప్రజలకు చేరవేయడంలో చురుకైన పాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్,గౌతంరాజు, వంశీదర్ రాజు, గడ్డం వెంకటేష్ గౌడ్ ,కోరటికంటి శ్రీకాంత్, మోటకొండూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చామల మహేందర్ రెడ్డి, ఉపా ధ్యక్షులు ఉస్మాన్, సభ్యులు నాగరాజు, నవీన్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిఆర్ఎస్ దే విజయం : సట్టు

**రాజాపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. బుధవారం రాజాపేట లోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానికల స్థానిక ఎన్నికలపై అన్ని గ్రామ శాఖ అధ్యక్షులతో ముఖ్య నాయకులతో చర్చించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టినా టిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పనిచేయాలని సమావేశంలో తీర్మానం చేశారు.

## రాజపేటలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

**పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్**

**రాజాపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



బిజెపి మండల అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం రాజా పేటలో సీనియర్ నాయకులు సమావేశమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ పాల్గొని మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకితీసుకెళ్లాలని పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టి అండగా ఉంటుందని, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను కూడా ప్రతి ఒక్కరికి వివరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు,పుట్ట వీరయ్యా, కుమ్మరి లక్ష్మన్, శీలం పాపిరెడ్డి,దాచేపల్లి శ్రీనివాస్,మెండు భగవాన్‌రెడ్డి, బొంగోని నర్సయ్య, బర్మా శ్రీశైలం,చాపురం శ్రీశైలం,గుజ్జ రామాచెంద్రం,ముచింతల రాజు,సాధన బోయిన శెంకర్,కోయ మధు,ముత్యం రాజు,వెంకటేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు లో ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు

**రాజపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



విజయదశమి రోజు స్థాపించిన ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు బుధవారం రాజపేట మండలం చల్లూరు గ్రామంలో నిర్వహించారు. రసమరసత తో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నమైన సంఘము,రాబోయే విజయదశమి కి 100 సంవత్సరాలు పూర్తిచేసు కుంటున్న సందర్భంగా చల్లూరు గ్రామం లో ఉత్సవాలతో పాటు పథ సంచాలన్ గ్రామానికి ఆదర్శం గా నిలిచింది. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథి గా తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమ వక్త తమ్మలి విజయకాంత్,ఖండ సహాకార్యవహాక సంఘము యొక్క విశేషాలు వివరణ చేశారు.ఈ కార్యక్రమ బస్తీ ప్రముఖ్ గణపురం నితిన్, గణపురం ప్రదీప్, సంఘ కార్యకర్తలు మహేశ్వం గణేష్, గణపురం శ్రీకాంత్, బింగి. శివగణేష్ ,ఎం.మిట్టు, బిల్ల. శశాంక్, యూ. రాజు, జి. సందీప్, సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఎంపీడీవో ఇందిర**

**మోటకొండూర్ ,అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



మోటకొండూర్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎంపీడీవో ఇందిర తెలిపారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలవుతున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని తెలిపారు .అక్రమంగా మద్యం, డబ్బులు రవాణా జరగకుండా టాస్కోఫ్బర్స్ సిబ్బంది తనిఖీ నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోటకొండూర్ ఎస్సై అశోక్, తహసిల్దార్ నాగదివ్య ,ఎంపీ ఓ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 7 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరు

**రాజాపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**

రాజపేట మండలానికి 7 ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరి అయ్యాయని వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం తెలిపారు. బేగంపేట, చల్లూరు, దూది వెంకటాపురం, నేమిల, జాల,పారుపల్లి, రఘునాథపురం గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు.

## కాంగ్రెస్‌పార్టీ లో చేరిన బీజేపీ జిల్లాకార్యదర్శి

**ఆలేరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**



ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జాలపు సురేందర్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలకు ఆకర్షితులై బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక సంస్థ ఎన్నికల్లో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామశాఖ నాయకులు శాలువా తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో బండి శ్రీనివాస్, దుసరి మారళి, శారజీపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాంతి నాగరాజు,యూత్ నాయకులు ఉట్కూరి సురేష్ తదితరు లు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహా చండీయాగం

**మోటకొండూర్,అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



మోటకొండూర్ మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి నవరాత్రుల సందర్భంగా మహాచండీయాగం నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చండీయాగంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి దంపతులు,మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత దంపతులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బుగ్గ కొమురయ్యా దంపతులు,భూమండ్ల శ్రీను దంపతులు ,హనుమాన్‌యూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్ ల తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో పాల బిల్లులు చెల్లింపు

**రాజాపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



పాడి రైతుల బిల్లులు మదర్ డైరీ నుండి రాకపోవడంతో 2,40,000 రూపాయల సొంత డబ్బులను మండలంలోని సోమారం గ్రామ పాల సొసైటీ చైర్మన్ శీలం శ్రీనివాస్ రెడ్డి రైతులకు బుధవారం అందజేశారు. మదర్ డైరీ పాలకవర్గం వెంటనే బకాయి బిల్లులు చెల్లించి పాడి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా చైర్మన్ కోరారు. పాడి రైతులకు సమయానికి బిల్లులు రాకపోవడంతో దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని.వారి ఖర్చులకు నిమిత్తం ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.తమకు డబ్బులు సొంత నిధులతో ఇచ్చినందుకు పాడిరైతులు శీలం శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

*తిరుమలగిరి అక్టోబర్ 1 ప్రభాతవార్త*

. తుంగతుర్తి నియోజకవర్గం లోని ఎంపీటీసీలు జెడ్పిటిసిలు ఎంపీపీలు కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఇప్పటికే సర్వే చేయించామని అన్ని స్థానాలు కూడా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన అన్నారు ఎలాంటి అభిప్రాయ బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఎంపీటీసీలను జెడ్పిటిసి లను ఎంపీపీలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకోవాలని ఆయన సూచించారు ఏమన్నా మనస్పార్థాలు ఉంటే నాతో చెప్పండి ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించుకొని ముందుకెల్దామని ఆయన అన్నారు గతంలో నాకు ఏ విధంగా భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించారో అదేవిధంగా మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల



ప్రభుత్వమని ఇందిరమ్మ రాజ్యం కోసం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా కానుండి ఇప్పటివరకు ప్రజల కోసమే పని చేస్తున్నారన్నారు గతంలో ఎన్నడు లేని విధంగా ఈనాడు ఇందిరామ రాజ్యంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు

## దుర్గమ్మ మండపం ముంగిట ముగ్గుల పోటీలు

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 01(ప్రభాత వార్త )*

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం అర్వపల్లిలో శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన కనక దుర్గమ్మ నవరాత్రోత్సవాలలో భాగంగా దాతలు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను దాతలు ముదిరాజ్ జిల్లా నాయకులు లింగంపల్లి సైదులు, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు మామిడి శ్రీను ముదిరాజ్,వైష్ణవి చికెన్ షాప్ యజమాని మల్లెబోయిన యాదగిరి ముదిరాజ్ అందించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి చిల్లా విజయలక్ష్మి, ద్వితీయ బహుమతి బైరు శివాని, తృతీయ బహుమతి మేడబోయిన ఝాన్సీ అందుకున్నారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి ఆడపడుచుకు కమిటీ



తరుపున ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాయిని మనోహర్ ముదిరాజ్, జిన్నే అశ్విన్, ఈద కోటిప్రసాద్ ముదిరాజ్,సంపత్,యస్ మాధవ్, శ్రీ రాం సాయి, కనుకు సాయి,యం సాయి భవాని మాలదారులు, మాత మూర్తులు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## తహసీల్దార్ కార్యలయంలో ఎన్నికల ఆదర్శ ప్రవర్తన నియమావళి అవగాహన కార్యక్రమం

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్01(ప్రభాత వార్త )*



జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం అర్వపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అఖిల భారత రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ (ఎన్నికల ఆదర్శ ప్రవర్తన నియామవళి )పై అవహగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఎన్నికల కోడ్ పై తహసీల్దార్, ఎంపీడీఓ శ్రీకాంత్, గోపి లు అవగాహన కల్పించి వాటిని సక్రమంగా పాటించి ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని సూచించారు.ఆ తదుపరి ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల పి వో, ఏపివో ల శిక్షణ కార్యక్రమం రామన్నగూడెం రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిక్షకులు వి సైదులు, పి మల్లయ్య, జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, కార్యదర్శులు సుధాకర్, రాజశేఖర్, నారాయణమూర్తి, రమేష్, ఎస్ వో రాములు, జి పి సిబ్బంది పాల్గొన్నారు

## మానవసేవే మాధవసేవ

*పెన్ పహాడ్, అక్టోబర్ 1( ప్రభాత వార్త)*

మానవసేవే మాధవసేవ అని భావించి ఉన్నంతలో తోటివారికి సేవ చేస్తున్నామని మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొంగరి గోపికృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఆయన పేదల సొంతింటి నిర్మాణానికి 20 సిమెంట్ బస్తాలు అందచేశారు. అనంతరం లబ్ధిదారులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సతీష్, ప్రియాంక, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా మహా అన్నదాన కార్యక్రమం

*పెన్ పహాడ్, అక్టోబర్ 1( ప్రభాత వార్త )*

మండల పరిధిలోని అనంతరం గ్రామంలో ముత్యాలమ్మ గుడి దగ్గర ఆదిపరాశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గ విగ్రహం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాల సహకారంతో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వందలాది మంది భక్తులు, గ్రామస్తులు, పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని భోజనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అనిత అంజయ్య, మాజీ ఎంపీటీసీ రేవతి పరంధాములు, మల్లారెడ్డి,శ్రీను,కట్ల నాగార్జున, సంజీవరెడ్డి, వెంకటయ్య, మైసయ్య, సైదులు కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. .

## స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు అవగాహన సదస్సు

*తుంగతుర్తి, అక్టోబర్ 1(ప్రభాత వార్త*



జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని తహసిల్దార్ దయానందం అధికారుల ను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధికారి శేషు కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, ఆర్ ఐ లు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధి విద్యతోనే సాధ్యం

*తుంగతుర్తి, అక్టోబర్ 1.పభాత వార్త)*

పేదరికం అడ్డు రాదని నిరూపించారు గిరిజన బిడ్డలను మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్డు తండాకు చెందిన గుగులోతు శంకర్ కుమార్తె నందిని, గుగులోతు రాజు కుమారుడు వెంకటేష్ లకు ఎంబిబిఎస్ లో సీటు దక్కింది. బుధవారం తండవాసులు రామకృష్ణ ఆ బిడ్డలను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ...పేద కుటుంబంలో పుట్టి, కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఈ గిరిజన బిడ్డలు నేటి యువతకు ఆదర్శమని, గిరిజనుల అభివృద్ధి ఉన్నత విద్యతోనే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామకృష్ణ,పులానే, హేమ శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

*.సూర్యాపేట, అక్టోబర్01, ప్రభాతవార్త:*



దసరా పర్వదినం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరఫునజిల్లాప్రజలకు,పోలీసులు సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహ దసరా పండుగ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ విజయదశమి ప్రజల జీవితాల్లో తేజస్సు, విజయాన్ని తేవాలని ఆకాంక్షి స్తున్నాను అన్నారు. పండుగ సందర్భంగా ఉత్సవాలు నిర్వహించు కునేవారు సంతోషకరమైన వాతావరణంలో, ఆరోగ్యకరంగా అందరూ కలిసిమెలిసి సోదరాభావంతో ఉత్సవం నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా పోలీసులు శాఖ ప్రజలు నిర్వహించుకునే ఉత్సవానికి పటిష్ట భద్రత కల్పిస్తుంది, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు అని తెలిపారు. యువత ఆదర్శంగా ఉండాలని క్రీడా పోటీల విషయంలో క్రీడాస్థలం గొడవలు పెట్టుకోవదని కోరారు. లాటరీ, బెట్టింగ్ లు నిర్వహించరాదని సూచించారు. జంతువులను హింసించే విధంగా పోటీలు పెట్టవద్దు, జూదం పోటీలు నిర్వహిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెలవులు ఉన్నందున సైబర్ మోసగాళ్లు రెచ్చిపోయే అవకాశం ఉన్నదని ఎవరికైనా ఉచితాలు, బహుమతులు, లోన్స్, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం ఇన్వెస్ట్మెంట్ఆఫర్లు,ఉన్నాయంటే నమ్మి ఆన్లైన్ లో డబ్బులు చెల్లించవద్దని, బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాం ఏటీఎం, క్రెడిట్ కార్డు, ఆధార్ కార్డు అప్డేట్ చేయాలి అంటే ఓటిపి లు చెప్పవద్దు దీని వెనక సైబర్ మోసగాళ్ళు ఉన్నారని గుర్తించాలని అన్నారు.

## మహిషాసుర మర్దిని దీవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

*తిరుమలగిరి అక్టోబర్ 1 ప్రభాతవార్త.*



దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా పదవరోజు బుధవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అమ్మవారు మహిషాసుర మర్దని దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిoది. ఈ సందర్భంగా అర్చకులు భాస్కర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిషాసుర మర్దిని దేవికి ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు అమ్మవారి చక్కెర పొంగలి పులిహోర గారెలు వడపప్పు తో నైవేద్యం పెట్టి అమ్మవారి అనుగ్రహం ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు వై నరేష్ రాపాక సోమేశ్ జమ్మిలాల్ నవీన్ కిరణ్ కమిటీ నిర్వాకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

*తుంగతుర్తి, . అక్టోబర్ 1. ప్రభాతవార్త.*

ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారిని వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులువారిని శాలువాలతో ఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్,యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్, పసుల అశోక్ యాదవ్, చింతకుంట్ల హరీష్ ,బొంకూరి నాగయ్య, బొంకూరు జలంధర్, మరికంటి అశోక్, సుమన్, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.హరిత తెలిపారు . మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి నిర్వహించుకోవాలని అన్నారు . మన జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, రెండు, మూడో విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు



నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హెల్ప్ లైన్ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు

ప్రారంభించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్ , ఫిర్యాదుల కేంద్రం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హెల్ప్ లైన్ , ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు



సలహాలు, సూచనలు అందిస్తారని, ఎన్నికల విషయమై ఫిర్యాదులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట కురుమ కుల సంఘ ఎన్నిక

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త :**



గ్రామ కురుమ కుల సంఘం ఎన్నికలు బుధవారం జరిగాయి. అధ్యక్షులుగా భైరి బాలయ్యను సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు ఒగ్గు నర్సయ్య, సలహాదారుగా చెలిమిళ్ల కనుకయ్య, ఉపాధ్యక్షులుగా చెలిమిళ్ల శ్రీను, మ్యాకల ఐలయ్య, ఎగుర్ల రాము, ప్రధాన కార్యదర్శిగా పర్స ఐలయ్య, సహాయ కార్యదర్శిగా భైరీ కనుకయ్య, దయ్యల రామకృష్ణ , కోశాధికారిగా ఎగుర్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా భైరీ రాయమల్లు, ఎగుర్ల శ్యామ్, చుక్క బాబు, పరదా మల్లయ్య, భైరి చిన్న బాలయ్య, ఆడితం బాలయ్య, బండారి మహేష్, భైరి ముత్తయ్యను ఎన్నుకున్నారు.

## గంగాధర క్షేత్రంలో మహా చండీ యాగం

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో చండీ మహాయాగం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. చండి మహా యాగంతో పాటుగా, సామూహిక కుంకుమార్చనలు, సుహాసిని పూజ, గంగాధరుడికి విశేష అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు ఆలయానికి చేరుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గంగాధర క్షేత్రం ఆధ్వర్యంలో మూగు దామోదర అన్నదాన సత్రంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు, ప్రముఖ పురోహితులు మూగు నాగరాజు శర్మ, అనూప్ శర్మ, నాగలింగం పంతులుతో పాటుగా భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచములో పెద్ద సంస్థ ఆర్ ఎస్ ఎస్

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**

ఆర్ ఎస్ ఎస్ ప్రపంచములోనే అతి పెద్ద సంస్థగా నిలిచిందని ఉమ్మడి జిల్లా విద్యార్థి ప్రముఖ్ లింగమూర్తి తెలిపారు. శతజయంతి ఉత్సవాల్లో మండల కేంద్రములోబుధవారం ఏర్పాటు చేసినకార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాబోయే రోజులలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతి గ్రామములో శాఖలు మరియు జనజాగరణ, హిందూ సమ్మేళనాలు, యువకుల సమ్మేళనాలు, ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు, కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరముల కాలంలో అయోధ్యలో రామ మందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, తిరుమలలో ఏడుకొండలను, రామసేతును కాపాడుకోవడం లాంటివి అనేక విజయాలు సాధించామన్నారు. వరదలు, తుఫాను, భూకంప సమయాలలో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహించడం, భారతదేశంతో పాకిస్తాన్, చైనా యుద్ధ సమయాలలో సైనికులకు ఆర్‌ఎస్ఎస్ కార్యకర్తలు సహకారం అందించారని సూచించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథి చొప్పరి రామచంద్రం, ఖండ కార్యవాహ్ తాటిపల్లి మహేష్, వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్, సేవా ప్రముఖ్ బొల్లం ధనంజయ్, ఉపమండల ప్రముఖ్ సార శశికాంత్, వివేకానంద సేవా సమితి మండల అధ్యక్షులు డాక్టర్ జగన్మోహన్ రావు, నార్ల రాంకిషన్, ఈదుల రవీందర్ రెడ్డి వివిధ గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి పిచ్చికుక్క స్వైర విహారం

**అక్టోబర్ 1 ప్రభాతవార్త....**

ఎర్రుపాలెం:మండల పరిధిలోని బంజర గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి పిచ్చి కుక్క స్వైర విహారం చేసి అయిదుగురిని తీవ్రంగా కరిచి గాయపరిచింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో గజ్జి సామ్రాజ్యం తన ఇంట్లో వరండాలో నిద్రిసున్న సమయంలో అర్ధరాత్రి 11 నుండి 12 గంటల సమయంలో పిచ్చి కుక్క మీద పడి తీవ్రంగా కరుస్తుండటంతో షాక్ కి గురైపోయిందన్నారు.

## ఇంచార్జి డీపీఆర్ఓగా లక్ష్మణ్ కుమార్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**



జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ హరితను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేశారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ విధుల్లో చేరారు.

## ఘనంగా సెల్ బే షోరూం ప్రారంభోత్సవం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన సెల్ బే షోరూం ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. పలువురు ముఖ్య అతిథులు ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి షో రూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా రియల్ మీ సిఈఓ ఇవాస్ లీ మాట్లాడుతూ సెల్ బే ద్వారా అన్ని రకాల మొబైల్స్ అందరికి అందుబాటులో ఉన్నాయని అన్నారు. తెలంగాణకు చెందిన మొట్ట మొదటి షోరూం సెల్ బే అన్నారు. అన్ని రకాల స్మార్ట్ ఫోన్స్ ఇక్కడ సరసమైన ధరలకే లభించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతీ కొనుగోలుపై రూ.10 లక్షలు విలువ చేసే బహుమతులు గెలుచుకునే కూపన్స్ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒప్పో సేల్స్ డైరెక్టర్ వంశీకృష్ణ, సెల్ బే ఎండి సోమా నాగరాజు, సుహాస్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయానికి రెండు కంప్యూటర్‌ల అందజేత

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి రీజియన్ 8 చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక తన జన్మదినం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికి రెండు కంప్యూటర్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల సౌకర్యం కోసం ఈ కంప్యూటర్లను బహుకరించినట్లు తెలిపారు. వీటిని నిరుద్యోగులు వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జి మహమ్మద్ గఫార్, లయన్ రేకులపల్లి సుప్య, జోన్ చైర్మన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ మైక్రో కాబినెట్ మెంబర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ క్లబ్ పర్సన్ లయన్ కావేటి రాజగోపాల్, లయన్ వేల్పుల రమేష్, క్లబ్ సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు లయన్ మట్ట రాంరెడ్డి, లయన్ డివిఎస్ మూర్తి, లయన్ దుబాసి కుమార్ తదితరులున్నారు.

## రావణాసుర వధ విజయవంతం చేయాలి

*కేసముద్రం,అక్టోబర్ 1, ప్రభాత వార్త:*

పూలే సెంటర్ నందు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రావణ వధ వేడుకలో ప్రజలందరూ పార్టీలకు అతీతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ ఉత్సవ ఏర్పాట్లలో వివిధ పార్టీల నాయకులు మేకల వీరన్న యాదవ్, నీలం దుర్గేష్, అంబటి మహేందర్ రెడ్డి,రావుల శ్రీనాథ్ రెడ్డి, బట్టు శ్రీనివాస్ ,ఎన్న మాల ప్రభాకర్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కముటం శ్రీనివాస్, బో నగిరి ఉపేందర్, గాంధీ వెంకట్ రెడ్డి, చిట్ల సంపత్,



కత్తెరసాల శ్రీనివాస్, కీర్తి సురేందర్, అజ్మీరా రమేష్,మాసాడి శ్రీనివాస్,వల్లందాస్ రవి, సంకె పెల్లి శ్రీనివాస్ రెడ్డి, భానోత్ బాలు పాల్గొన్నారు.

## కొండచిలువ ప్రత్యక్షం

*..పాల్వంచ టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో బుధవారం రాత్రి ఓ కొండచిలువ కనిపించి స్థానికులను భయాందోళనకు గురిచేసింది. కాలనీలోకి ప్రవేశించిన కొండచిలువను చూసిన స్థానికులు భయంతో దానిని చంపారు. కాలనీలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం వల్లే పాములు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు.

## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*కొత్తగూడ అక్టోబర్ 01 ప్రభాత వార్త :*

మండలం కోనాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యం వలన మరణించిన షబ్బీర్, కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చిన్ననాటి మిత్రులు ఆశ్రమ ఉన్నత పాఠశాల సాదిరెడ్డిపల్లి లో చిన్నప్పటినుండి చదువుకున్న 2000 2001 టెన్త్ బ్యాచ్ మిత్రులు బాల్య స్నేహితులు అందరూ కలిసి రెండు కుటుంబాలకు 20000 రూపాయలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాల కు చేదోడువాదడుగా ఉంటామని స్నేహితులు అందరూ ప్రకటించడం జరిగింది ముందుగా వారి మృతి పట్ల రెండు నిమిషాలు మోనం పాటించి



శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో20002001 సంవత్సరంలో ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## రావణాసుర వధ కార్యక్రమానికి సాయం

*కేసముద్రం, అక్టోబర్ 1, ప్రభాత వార్త:*



ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ తన వంతు సాయం అందించారు. ఇందు కొరకు రావణాసురుడి భారీ కటౌట్ ను తన సొంత డబ్బుతో నిర్వాహకులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా కలిసి దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్,రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర్ణ చారి, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమాకుల రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్, ఎండి షబ్బీర్, ప్రవీణ్, శ్రీకాంత్, గంట రవి, సతీష్ పాల్గొన్నారు.

# దేశానికి ఉపయోగపడే సమాజం కోసం కృషి

*గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త*

భారతదేశానికి ఉపయోగపడే సమాజాన్ని తయారు చేయడం కోసం ఆర్ఎస్ఎస్ అహర్నిషలు కృషి చేస్తున్నదని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గూడూరులో బుధవారం నిర్వహించిన స్వయంసేవకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ ఈ వందేళ్ల అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ నేడు ప్రపంచంలోనే అతి పెద్ద వ్యవస్థగా ఎదిగి నిలబడిందన్నారు. వ్యక్తి నిర్మాణ కార్యాన్ని శాఖ మాద్యమంగా చేపట్టి లక్షలాది మంది స్వయంసేవకులను కార్యదీక్షాపరులుగా తయారు చేస్తున్నదని, భారతదేశాన్ని విశ్వగురువుగా మార్చుకోవడం కొరకు నిరంతరం పనిచేస్తున్నదని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఇప్పటివరకు ఎన్నో విజయాలను సాధించినప్పటికీ సమాజానికి చేయాల్సిన పని ఇంకా చాలా ఉందన్నారు. ప్రమాదంలో పడుతున్న కుటుంబ వ్యవస్థను బాగుపరిచి భావితరాలకు అందించే పనిని ప్రతి కుటుంబం ఆచరించాలని కోరారు. సమాజంలో సమరత సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఈ దేశానికి ప్రమాదకరంగా మారిందని, వాతావరణాన్ని కలుషితం చేస్తున్న ప్లాస్టిక్ వాడకానికి ప్రజలు దూరంగా ఉండాలని అన్నారు. నీటిని అవసరానికి



అనుగుణంగానే వాడుకుంటూ విస్తృతంగా చెట్లను పెంచే కార్యక్రమం చేపట్టాలన్నారు. స్వదేశీ జీవన విధానాన్ని, స్వభాషను, స్వవేశాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. విదేశీ విశ సంస్కృతికి ఆకర్షితులు కావద్దన్నారు. ఈ సందర్భంగా స్వయంసేవకులు విజయదశిమి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవహ పింగిలి శ్రీనివాస్, పర్వతోజు నరేష్‌శాస్త్రి, నలమాస వెంకన్న, డాక్టర్ సురేందర్, రాసమల్ల యాదగిరి, మేర్గు రాజు, నల్లతీగల మహిపాల్, మంతపురం నర్సయ్య పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*కొత్తగూడ అక్టోబర్ 01 ప్రభాత వార్త :*

పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండలంలోని పోగుళ్లపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి లక్షి ్మ నారాయణ సార్ శ్రీనివాస్, సురేందర్, మదన్, రవీందర్ సార్, ఎస్సై రాజేందర్, పూల్ సింగ్, శంకర్, కిరణ్, ప్రవీణ్, సంతోష్, దేవేందర్, పవన్, స్వామిరాజ్, వీరన్న, శ్రీలత, సరిత, దేవకి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్థినిగా అమ్మవారు



*గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త*

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదవ రోజు బుధవారం మహిషాసురమర్థినిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈమేరకు ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపాల వద్ద అమ్మవారి విగ్రహాలను నీలం, ఎరుపు రంగు వస్త్రాలతో అలంకరించి మహిషాసురమర్థిని దేవిగా భక్తులు పూజలు నిర్వహించారు. గూడూరు శివాలయం, సాయిబాబా మందిరం, నర్సంపేటరోడ్డులోని మండపం వద్ద, మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, నాయకపల్లి, తీగలవేణి గ్రామాలలో కూడా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం అమ్మవారిని మహిషాసురమర్థిని కొలిచి పూజలు నిర్వహించారు.

## కాస్తులో ఉన్న రైతులకు హక్కుపత్రాలివ్వాలి

*గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త*



నిరుపేద రైతులు సాగు చేసుకుంటున్న పోడు భూములన్నింటికీ ప్రభుత్వం హక్కు పత్రాలు జారీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జి నాగయ్య డిమాండ్ చేసారు. గూడూరులో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హక్కుపత్రాలు లేకపోవడం వల్ల పోడురైతులు అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం నుండి అందాల్సిన రైతుబంధు, రైతుబీమా, ఇతర రాయితీలు అందడం లేదన్నారు. ఏజెన్సీలోని రైతులు తమ పంటలను అమ్ముకోవడానికి కూడా వీలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వని క్రమంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్దెత్తున ఆందోళనకు దిగుతామన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కాటాపురం ముత్యాలమ్మరోడ్డు ఎప్పుడు బాగుపడునో,

### రోడ్డుమ్మతును పట్టించుకునె వారెవరో,, అవస్థలు పడుతున్నభక్తులు



*మేడారం ప్రభాతవార్త*

02 మండలంలోని కాటాపురం ముత్యాలమ్మ దేవతకు వెల్లె రోడ్డు గుంతలు, బురదమయంగా మారింది. దేవతలకు మొక్కులు ఇచ్చెందుకు వెల్లెందుకు బురదల్లొంచి వెల్లుచున్నారు. ఈవిషయన్ని అధికారుల దృష్టికి తీసుకెల్లినప్పటికి పట్టించుకోవడం లేదంటున్నారు. మండల అధికారులు దృష్టిపెట్టీ ఇప్పటికైనా పట్టించుకోవాలని కోరుతున్నారు మండలంలోని ముత్యాలమ్మ గుడికి వెల్లేరోడ్డు ఆ ఊరికి ముక్యమైన రోడ్డు అయినందున బాగుచేయలని కోరుతున్నారు. ఈగ్రామంలొ ఏశుభకార్యమైన ముత్యాలమ్మకు మొక్కులు సర్పించడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామంలోని ఐలాపురం, బెస్తగుంపు, గౌడకాలని,బొడ్రాయిగుంపు, పెరకవాడ, ఎస్సీకాలని, కెసి ఆర్ కాలని క్రాస్ రోడ్డు, బైసైకిల్ లనుంచి దేవతకు మొక్కులు సమర్పించుటకు కోళ్లు, సమర్పించి చీరె, సారే, పసుపు, కుంకుమలను సమర్పించుకుంటారు. రోడ్డుబాగుగా ఉంటె ఇబ్బందులు

# ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి



కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

*సూర్యాపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ విసి హాల్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినారు. ఎన్నికల షెడ్యూల్, అభ్యర్థులు ఎన్నికలలో ఉపయోగించే వాహనాలు,మైక్ లు, భోజనాలు, ఫ్లెక్సీ, లేబర్ చార్జీలు, కరపత్రాలు, పోస్టర్లు,ఎల్ ఈ డి స్క్రీన్ లు తదితర అంశాలకు చెందిన వస్తువుల ధరల వివరాలు రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. మున్సిపాలిటీలలో ఎన్నికల కోడ్ అమలులో లేదని తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలలో కొత్తగా ఎటువంటి పథకాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, గ్రౌండింగ్ వంటివి ఉండవని తెలియపరిచారు. సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారాన్ని, అసత్య ప్రచారాన్ని ప్రసారం చేసినచో తగు చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల విషయంలో అందరు సహకరించి ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేలా చూడాలని తెలిపారు.ఎన్నికలు జరిగే ప్రాంతాలలో రాజకీయ పార్టీల మీటింగులు, ర్యాలీల కొరకుఅనుమతులు,తీసుకోవాలని, ర్యాలీలను ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు వీడియో రికార్డులు చేస్తారని, అభ్యర్థులు తమ ఖర్చులను ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని తెలిపారు. సభలలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని, సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రసారం చేయరాదని సంబంధిత రాజకీయ పార్టీ నాయకులకు తెలిపారు.ఎవరికైనా ఎలక్షన్ పై సందేహాలు ఉన్నా, పిర్యాదు చేయాలనుకున్న కలెక్టర్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని అక్కడ పిర్యాదు చేస్తే విచారించి సమస్యను పరిష్కరించటం జరుగుతుందని అన్నారు.అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జడ్పీ సీఈవో వివి అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నుండి రాజేశ్వరరావు,బి ఆర్ ఎస్ నుండి బడుగుల లింగయ్య యాదవ్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్,బిజెపి నుండి ఎం డి హబీద్, సిపిఐఎం తరఫున కోట గోపి, , బిఎస్పీ నుండి స్టాలిన్, సిపి ఐ నుండి బెజవాడ వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు,జడ్పీ డిప్యూటీ సి ఈ ఓ శిరీష, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి,తదితరులు హాజరయ్యారు .

# ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు



జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావుభువనగిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త: ఎన్నికల నిబంధనలను విస్మరిస్తే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షి ంచకుండా క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పక పాటించాలని తెలిపారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీతో పాటు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని, ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి)ను కచ్చితంగా పాటించి సహకరించాలన్నారు.ఎన్నికల ప్రక్రియలో తీసుకోవాల్సిన చర్యలు, నామినేషన్ విధానం, స్క్రూటినీ, ఖర్చుల వివరాలు, ఎన్నికల నిబంధనలు వంటి అంశాలను పార్టీల ప్రతినిధులకు వివరించారు. ముగ్గురు పిల్లల నిబంధన యథావిధిగా కొనసాగుతోందని, నామినేషన్ దాఖలు చేసేముందు ఓటర్ల జాబితాలో పేరు ఉందో లేదో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు.ఎన్నికల కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీలకు చెందిన వాల్ రైటింగులు, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలు తొలగించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. పెయిడ్ న్యూస్ విషయంలో కూడా పర్యవేక్షణ కఠినంగా జరుగుతుందని, సంబంధిత ఖర్చులను అభ్యర్థి/పార్టీ ఖాతాలో జమ చేస్తారని హెచ్చరించారు.అక్టోబర్ 9న నోటిఫికేషన్ వెలువడనుందని, అక్టోబర్ 9 నుంచి 11 వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. రెండు విడతలలో జరిగే ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, ఆర్డీవో కృష్ణారెడ్డి, డీపీఓ విష్ణువర్ధన్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 55 లక్షల విలువైన సొత్తు రికవరీ.

*సూర్యాపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త:*



53 లక్షల విలువైన 43.6 తులాల బంగారము, రూ.1.75 లక్షల నగదు సీజ్ చేసిన సూర్యాపేట పట్టణ పోలీసులు.

నరసింహా , ఎస్పి.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ నర్సింహా మాట్లాడుతూ. కేసును ఛాలెంజింగ్ తీ సుకుని కేసులో ఉన్న ఆదారాలతో సూర్యాపేట పట్టణ మరియు సి సి ఎస్ పోలీసులు ఒక్కంరోజులోనే కేసు ఛేది ంచారు కృష్ణానగర్ కాల నీలో వృద్ధురాలు ఒంట రిగా ఉంటున్నది, ఈమె కుమా రులు ముగ్గురు హైద్రాబాద్ లో ఉంటారు, ఈ వృద్ధురాలికి సేవలు చేయడం కోసం వృద్ధురాలు కుమారులు పనిమనిషిని ఏర్పాటు చేశారు. నమ్మకంగా పనిచేస్తూ వృద్ధురాలి వద్ద తాళం చేతులు గమనించి ఆమె ఇంట్లో ఉన్న 40 తులాల బంగారు బిస్కెట్లు (4 బిస్కెట్లు), మూడున్నర తులాల బంగారు చంద్రహారం, నగదును అపహరించింది. వృద్ధురాలి కుమారులు ఇంట్లో బంగారం కనిపించకపోవడంతో సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు తేదీ 29/9/2025 రోజున ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు పై దొంగతనం కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు దర్యాప్తు చేయడం జరిగింది, దర్యాప్తులో భాగంగా వృద్ధురాలి ఇంటి వద్ద అనుమానాస్పదంగా ఉన్న పనిమనిషి కరీమా బేగం, వయసు 45 సంవత్సరాలు, నాయకెన్ గూడెం గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, ప్రస్తుతం కృష్ణా నగర్ కాలనీ, సూర్యాపేట పట్టణం మహిళలను కరీమా బేగం వయసు 45 సంవత్సరాలు, నాయకెన్ గూడెం గ్రామం, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా, ప్రస్తుతం కృష్ణా నగర్ కాలనీ, పట్టణం. అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నది. ఆమె వద్ద నుండి 40 తులాల బరువు గల నాలుగు బంగారు బిస్కెట్లు 1.75 లక్షల రూపాయల నగదును, మూడున్నర తులాల ఛంద్రహారం తాడు (బ్యాంక్ లో ఉన్నది) సీజ్ చేసి ఈరోజు కోర్టుకు హాజరు పరచడం జరుగుతుంది. బంగారం విలువ 53 లక్షలు నగదు కలుపుకొని మొత్తం 55 లక్షల సొత్తును సూర్యాపేట పట్టణ పోలీసులు రికవరీ చేశారు. నిందితురాలు కోర్టుకు రిమాండ్ నిమిత్తం హాజరు పరచడం జరుగుతుంది. ఎస్పి వెంట సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్సై లు శివతేజ, సురేష్, సిబ్బంది ఉన్నారు.ఈ కేసులో బాగా పనిచేసిన సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్సై శివతేజ, ఎస్ఐ సురేష్, సూర్యాపేట పట్టణ పోలీసు సిబ్బందిని, సిసిఎస్ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించి రివార్డ్స్ అందించడం జరిగింది.

# ఎన్నికలు నిర్వహించేవారు అప్రమత్తంగా ఉండాలి

.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 30 :*



గ్రామపంచాయతీ, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్ లో ఎన్నికల వ్యయ నిర్వహణ కమిటీలు, ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి బృందాలతో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు ఎన్నికల సందర్భంగా అక్రమంగా డబ్బులు, మద్యం, బహుమతులు వంటివి పంపిణీ కాకుండా గట్టి నిఘా ఉంచాలని, ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా నగదు,మద్యం వంటివి తీసుకు వెళ్తుంటే తక్షణమే వాటిని సీజ్ చేయడం, సీజ్ చేసిన సామాగ్రి మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయించాలని, ప్రతిరోజు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు నివేదికలను పంపించాలన్నారు. పట్టుకున్న నగదు, మద్యం, తదితర సామాగ్రి అంతటిని దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేయాలని చెప్పారు. నగదు వంటివి సీజ్ చేసే సమయంలో అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలని, వైద్య పరమైన కారణాలతో ,వివాహ వేడుకలు, ఇతర వేడుకల సందర్భంగా నగదు తీసుకెళ్లే వారి విషయంలో అన్ని విషయాలు ధ్రువపరచుకొన్న తరువాతే సీజ్ చేయాలని, ఎలాంటి ఆధారాలు లేని నగదు, ఇతర సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లయితే సీజ్ చేయాలని చెప్పారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు అతిక్రమించి పని చేసినట్లయితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలు తప్పనిసరిగా చెక్ లిస్టు కలిగి ఉండాలని ,అన్ని విషయాలను సమగ్రంగా వీడియోగ్రఫీ చేయించాలని చెప్పారు. అంతకుముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని, ర్యాలీలు, వాహనాల అనుమతులు తప్పనిసరిగా చూడాలని, ముఖ్యంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేసే కమిటీలు జాగ్రత్తగా వీటన్నిటిని పరిశీలించాలన్నారు. ఎవరూ ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి కార్యక్రమాలు చేయకూడదని, ప్రత్యేకించి డబ్బులు పంపిణీ చేయడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమన్నారు. డబ్బు, మద్యం పంపిణీని అరికట్టేందుకు ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి బృందాలు పూర్తి అప్రమత్తతతో, జాగ్రత్తగా పనిచేయాలని, వీడియోగ్రఫీతో పాటు, ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించాలని అన్నారు దీంతో పాటు, పోలింగ్ స్టేషన్ల మార్కెట్, మౌలిక సదుపాయాల కల్పన, పోలింగ్ రోజు, ముందు రోజు చేయాల్సిన పనులపై ఎంపీడీవోలు అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు ,డిపిఓ వెంకయ్య, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, మాస్టర్ ట్రైనర్ బాలు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు, జోనల్ అధికారులు, ఎంపీడీవోలు, మోడల్ కోడ్ బృందాలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.